

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

## దళిత జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం



- కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.
- దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా.
- సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్.
- 10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.
- దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్.

## పామాయిల్ ఉత్పత్తిలో రాష్ట్రంలోనే సిద్దిపేట నెంబర్ వన్‌గా ఉండాలి

- త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం
- పామాయిల్ పంట తో రైతులకు అధిక ఆదాయం
- మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను రైతులు పండించాలి





# నేటి నుండి బతుకమ్మ ఉత్సవాలు

- బతుకమ్మ పూల జాతరకు వేళాయె.. నేటి నుండి బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మ పూల జాతరకు వేళాయె.. నేటి నుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం
- 30న ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ
- – బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులను ముస్తాబు చేస్తున్న అధికారులు
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
- బతుకమ్మ పండుగ కు నవరాత్రులు రోజుకో నైవేద్యం



# స్త్రీశక్తి, ఐక్యతకు ప్రతీక బతుకమ్మ

-బతుకమ్మ భావి తరాలకు అందించే గొప్ప సంస్కృతి
-బతుకమ్మ పాటలు పుస్తకం ఆవిష్కరించిన హరీష్ రావు



సిద్దిపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను ఒడిసి పట్టి భావి తరాలకు అందించే గొప్ప వారసత్వమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలో ఉపాధ్యాయురాలు లక్కిరెడ్డి విజయ రచించిన బతుకమ్మ పాటల పుస్తకంను ఆవిష్కరిస్తూ హరీష్ రావు మాట్లాడుతూ బొడ్డెమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసే ఈ పండుగలో పూల సంబురం, ఐక్యత, స్త్రీ శక్తి ప్రతిబింబిస్తాయని అన్నారు.సాంకేతికత పెరుగుతున్న ఈ కాలంలో పుస్తకాల్లో పాడే సంస్కృతి నెమ్మదిగా దూరమవుతున్నా, బతుకమ్మ పాటలను పుస్తక రూపంలో భవిష్యత్తు తరాలకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ పాటలు సాహిత్య, సాంస్కృతిక ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు. ఉపాధ్యాయురాలు విజయ మాట్లాడుతూ, బతుకమ్మలో ఉపయోగించే పూల విశిష్టత, నైవేద్యాల ప్రత్యేకతలను పాటల రూపంలో అందించామన్నారు. ఈ పుస్తకం ఆడపడుచుల అండగా ఎల్లప్పుడూ నిలిచే హరీష్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించబడటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొండం కవిత, తడిసిన రమాదేవి, పురమాండ సుజాత, మంకాల నాగరాణి, జిడిగం ప్రసన్న, చిలివేరి ఉమా, కళాకారిణి భవాని, నాయకురాళ్ళు అనిత, స్వప్న, సుజాత, రమా తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఉత్పత్తిలో రాష్ట్రంలోనే సిద్దిపేట నెంబర్ వన్ గా ఉండాలి

త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ఫ్యాక్టరీని ప్రారంభిస్తాం
పామాయిల్ పంట తో రైతులకు అధిక ఆదాయం
మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను రైతులు పండించాలి




నంగునూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి ఆయిల్ ఫామ్ పంట సాగులో సిద్దిపేట జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు శనివారం నాడు మండల పరిధిలోని నర్మెట గ్రామంలో 300 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను వేసుకోవాలన్నారు పామాయిల్ తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుంది కావున రైతులందరూ పామాయిల్ పంటలు వేసుకోవాలన్నారు ఈ పామాయిల్ పంటలో అంతర్ పంట గా కోకో జాజి మెకాడమీ లాంటి పంటలు కూడా వేసుకోవచ్చు అన్నారు ఈ ఫ్యాక్టరీలో ప్రాసెసింగ్ తో పాటు వంట చేసుకునే విధంగా ఆయిల్ తయారయ్యే విధానం కూడా ఇక్కడ చేయడం జరుగుతుందన్నారు దేశంలోనే మొదటిసారి ఆధునాతన టెక్నాలజీ తో నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు భవిష్యత్తులో నర్మెట ఫ్యాక్టరీలో ఆయిల్ ఫామ్ కు నిర్ణయించిన ధర అంతట వర్తింప చేసే విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందన్నారు ఖమ్మం ఫ్యాక్టరీలో కూడా రిఫండ్ ఆయిల్ చేసే విధానం లేదన్నారు నర్మటలో నిర్మిస్తున్న ఫ్యాక్టరీలో రిఫండ్ ఆయిల్ తయారుచేసే ఆధునిక టెక్నాలజీ ఉందని అన్నారు నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి సంతకం ఆయిల్ ఫామ్ పనుల కోసం పెట్టడం జరిగిందన్నారు ఫ్యాక్టరీ పనులు పూర్తి అయినా తర్వాత అధికారులు సమాచారం ఇస్తే లక్ష మందితో మీటింగ్ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఫ్యాక్టరీని ప్రారంభం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి డిప్యూటీ కలెక్టర్ గరీమ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవరెడ్డి తో పాటు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలుస్తున్న భీష్మ సేన



చిన్నకోడూరు , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి): బాధిత కుటుంబాలకు అండగా నిలిచి మేమున్నామంటూ భుజం తడుతున్న భీష్మ సేన యువత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నది. పలు ఆదర్శ కార్యక్రమాలను చేపడుతూ యువతలో సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. మండల పరిధి శంకరాయకుంట గ్రామములో యువత ఒకే తాటిపై నడుస్తూ గ్రామములోని ప్రతి ఒక్కరిని చైతన్య పరుస్తున్నారు. విద్యార్థులు, యువత సామాజిక బాధ్యతతో వ్యవహరించడానికి కృషి చేస్తున్నారు గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా నర్సయ్య అనే వ్యక్తి మృతి చెందగా భీష్మ సేన యువత సంఘం బాధిత కుటుంబానికి అండగా నిలిచింది.ఎమ్మెల్యే హరీష్ రావుకి సంఘటనను తెలియజేసిన వెంటనే కుటుంబానికి రూ.ఐదువేల రూపాయల నగదు సాయం అందజేశారు .మండల మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని నర్సయ్య కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. భీష్మ సేన యువత తరఫున 50 కిలోల బియ్యాన్ని కుటుంబానికి అందజేశారు. భీష్మ సేన యువత అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ సమాజంలో సహాయం చేయడం, బాధ్యతను పంచడం మా ప్రధాన లక్ష్యమని ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం సంతృప్తికరంగా ఉందని తెలిపారు.

## బతుకమ్మ క్యాన్వాస్ చిత్రం ను ఆవిష్కరించిన రుస్తుం



సిద్దిపేట , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) : తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం పురస్కరించుకొని శనివారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన చిత్రకారుడు రుస్తుం రూపొందించిన బతుకమ్మ క్యాన్వాస్ చిత్రం ను లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రుస్తుం మాట్లాడుతూ పండుగలు సమాజాలను కళావంతం చేస్తాయి. బతుకమ్మ పండుగలో ఆడబిడ్డలు ఆట పాటల రూపంలో రంగురంగుల పూల్లా కలిసిమెలిసి ఐక్యత సందేశాన్ని అందిస్తారన్నారు . శాంతి, సామరస్యాలతో తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అధ్యక్షురాలు జులేఖా రుస్తుం, నేచర్ ఆర్టిస్ట్ రుబీనా రుస్తుం, ఎండి సాధిక్, రహీం, అనిత, డీబీ రజిత, శంకర్, శ్రీను, సునీత, సరిత తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



తొగుట సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): తొగుట మండలం చందాపూర్ గ్రామ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతగా అంతరజాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే విధంగా పాఠశాల చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పల్లెల్లో జరగనున్న తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పండగ సెలవులలో విద్యార్థులు ఏవిధంగా మెలగాలో తగు సూచనలు జాగ్రత్తలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బతుకమ్మ ఆట, పాటలు ఉపాధ్యాయులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే హరీష్ రావు తపన



చిన్నకోడూరు 20 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): నిత్యం ప్రజల కోసం పరితపించే ఏకైక నాయకుడు హరీష్ రావు అని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగడం కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని తెచ్చాడన్నారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేయటంలో మొదలుకొని నేడు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కఠోర శ్రమ, ప్రజల పై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజల మధ్య ఉండే ఏకైక ప్రజా లీడర్ హరీష్ రావు అన్నారు. ఏ పంటలతో రైతులకు లాభాలు వస్తాయా అని ఆలోచించి పామాయిల్ పంటను సాగు చేయాలని సూచించి రైతులకు ఆర్థికంగా అండగా ఉన్నాడన్నారు. అభివృద్ధి ధ్యేయంగా పాలన సాగించే హరీష్ రావు చరిత్రలో నిలిచి ఉంటారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్, మేడికాయల వెంకటేశం, గొల్లపల్లి రాజశేఖర్ రెడ్డి, చెట్టుపల్లి భానుచందర్, మన్నే ఆనంద్ లు ఉన్నారు.

# నేటి నుండి బతుకమ్మ ఉత్సవాలు





- బతుకమ్మ పూల జాతరకు వేళాయె
- నేటి నుండి బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మ పూల జాతరకు వేళాయె
- నేటి నుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం
- 30న ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ
- బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువులను ముస్తాబు చేస్తున్న అధికారులు
- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక
- బతుకమ్మ పండుగ కు నవరాత్రుల రోజుకో నైవేద్యం

**రాయపోల్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** రంగు రంగుల పూలను తెచ్చి ఆడబిడ్డలు బతుకమ్మను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ ఇలా దేని ప్రత్యేకత దానికే ఉంటుందని తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను గ్రామాలలో ఉన్న చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఈ పండుగ ఎంతో ప్రాచుర్యంలోకి వచ్చిన గత వెయ్యి ఏళ్లుగా బతుకమ్మను ఇక్కడి ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు. ఎన్నో చరిత్రలు, పురాణాలు మేళవిస్తారు.ఎన్నో చారిత్రక పాటలు పాడుతారు. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి. నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోతున్న తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు. "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" పాటల వెనుక ఉండే మర్మం ఇదే. ఎంగిలి పూల బతుకమ్మ అన్నారు పెత్తర అమావాస్య రోజు బతుకమ్మ మొదటి రోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రార అమావాస్య అని కూడా అంటారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పించాలి. ■ రెండవ రోజు. అటుకుల బతుకమ్మ : ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి పెట్టాలి. ■ మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ : ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పించాలి. ■ నాలుగో రోజు నానే బియ్యం బతుకమ్మ : నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యంగా నివేదించాలి. ■ ఐదవ రోజు అట్ల బతుకమ్మ : అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పించాలి. ■ ఆరవ రోజు అలిగిన బతుకమ్మ : ఈరోజు ఆశ్వయుజ పంచమి. ఈనాడు నైవేద్యం సమర్పించరు. ■ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ : బియ్యం పిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారుచేసి నైవేద్యంగా సమర్పించాలి. ■ 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మ : నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యంగా సమర్పించాలి. ■ 9వ రోజు సద్దుల బతుకమ్మ : ఆశ్వయుజ అష్టమి నాడు అదే రోజు దుర్గాష్టమి జరుపుకుంటారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, లెమన్ రైస్, కొబ్బరన్నం, నువ్వులన్నం అనే ఐదు రకాల నైవేద్యాలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించాలి.తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు అప్పుడే పండుగ అయిపోయిందన్న బాధతో చెరువులో నిమజ్జనం చేస్తారు. ఊరేగింపుగా వెళ్లి అమ్మవారిని గంగమ్మ ఒడికి చేరుస్తారు. అంతటితో బతుకమ్మ పండుగ ముగుస్తుంది. 'బతుకమ్మ' వెనుక కథ...బతుకమ్మ పండుగ వెనుక అనేక కథలు ప్రాచుర్యంలో వున్నాయి. వాటిలో ముఖ్యంగా పేర్కొనే కథ ఇది. ఒక బాలిక భూస్వాముల అకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకుంది. అప్పుడు ఆ ఊరి ప్రజలు అందరూ ఆమెను కలకాలం "బతుకమ్మా" అని దీవించారట. అప్పటి నుంచి ఆ బాలికను కీర్తిస్తూ, గౌరమ్మని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండుగగా 'బతుకమ్మ' ప్రాచుర్యం పొందింది. 'బతుకమ్మ' వేడుక సందర్భంగా స్త్రీలందరూ తమకు ఎలాంటి ఆపదలు రాకూడని, తమ భర్తకు, పిల్లలకు ఎలాంటి ఆపద రాకూడదని గౌరమ్మని వేడుకుంటారు. అలాగే బతుకమ్మ పండుగకి సంబంధించి మరో వృత్తాంతం కూడా ప్రచారంలో వుంది. ఇంకొక వృత్తాంతములో దక్షిణ భారత దేశాన్ని పాలించిన చోళ వంశ చక్రవర్తి ధర్మాంగదుడు సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీ దేవి అనుగ్రహముతో ఒక కూతుర్ని కన్నది. ఆమెకు లక్ష్మి అనే పేరు పెట్టారు. పసిబిడ్డ అయిన లక్ష్మి అనేక గండములను ఎదుర్కొంది. అప్పుడు తల్లితండ్రులు ఆమెకి "బతుకమ్మ" అని పేరు పెట్టారు. అప్పటినుండి యువతులు మంచి భర్తను ప్రసాదించాలని కోరుతూ బతుకమ్మను ఆనవాయితీ అయిం

## పెన్షన్ పెంపు కోసం విఎచ్ పిఎస్ గ్రామ పంచాయతీ ముట్టడి

-ఇరవై ఆరు డిమాండ్ల వినతి పత్రాలు అందజేత




**సిద్దిపేట రూరల్ , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** పెన్షన్ పెంచాలనే డిమాండ్ తో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీని ముట్టడి చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల ప్రకారం వికలాంగుల పెన్షన్ ఆరువేల రూపాయలు , ఇతర పెన్షన్లు రెండు వేల రూపాయలు తీవ్ర వైకల్య గల వారికి పదిహేను వేలుగా పెంపు చేయాలని డిమాండ్ చేస్తూ విఎచ్ పిఎస్ నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం, పెన్షన్ తో సహా ఇరవై ఆరు డిమాండ్ల వినతి పత్రాలను గ్రామ పంచాయితీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెమ్మసారం అశోక్, నల్ల సంజీవ్ రెడ్డి, కుర్ర ఎల్లం, రేణికుంట బిక్షపతి, మంద మల్లయ్య, కంతుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికాస్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు..



**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తెలంగాణ సాంప్రదాయానికి అద్దం పట్టేలా తీరొక్క పూలను తీసుకొచ్చి బతుకమ్మ పేర్చి ఆటపాటలతో తొమ్మిది రోజులపాటు ఘనంగా సాంప్రదాయ బద్ధంగా పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంటుందని వికాస్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్ సి బి ఎస్ సి పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి అన్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా శనివారం వికాస్ హై స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులు బతుకమ్మలను పేర్చి తీసుకొచ్చి సంబరాలలో పాల్గొని ఆటపాటలతో అలరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలలో పాల్గొని సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే సంస్కృతి తెలంగాణకే సొంతం



**మద్దూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా రాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఉత్సాహంగా చుట్టూ తిరుగుతు సందడి చేశారు. ఈ సందర్భంగా ఫాతిమా రాణి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని వారు పేర్కొన్నారు.పూలతో సజీవ సౌందర్యాన్ని ప్రతిబింబించే ఈ పండుగను విద్యార్థులలో భక్తి భావం మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండ శ్రీధర్,రజిత,శ్రీలత రమాదేవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## బైరాన్ పల్లి ని వీర బైరాన్ పల్లిగా మార్చాలని సీఎం కి వినతి



**చేర్యాల సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** దుల్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామాన్ని "వీర బైరాన్ పల్లి" గ్రామంగా పేరు మార్చాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి అమరవీరుల పోరాట స్ఫూర్తిని గుర్తుచేస్తూ, రాబోయే తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో గ్రామం పేరును అధికారికంగా "వీర బైరాన్ పల్లి"గా మార్చాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించినట్లు పేర్కొన్నారు.

# పెన్షన్ దారులకు ప్రభుత్వం మొండిచేయి

- ఇప్పటికైనా పెంచకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు
- మున్సిపల్ కార్యాలయం ముందు వికలాంగుల ధర్నా
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు



**దుబ్బాక ప్రతినిధి ,సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం పెంచుతామన్న పెన్షన్ పెంచి ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మొండిచేయి చూపిస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ అన్నారు. ఏం.ఆర్.పి.ఎస్., వి.హెచ్.పి.ఎస్., అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాడు దుబ్బాక పట్టణ ఆ కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొమ్మాట జోగయ్య అధ్యక్షత మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 2023 ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ. 6 వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 4 వచ్చి 22 నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే అసమర్థ ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం స్పందించడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వం పెంచిన పెన్షన్ అందించాలని, లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, ప్రభాకర్, రాజయ్య, బీడీ కార్మికులు రమ్య, హరీఫ్, శేఖర్ , ప్రశాంత్ కుమార్ ,ప్రభాకర్, శెట్టి నరసింహులు , రాజయ్య, చెక్కపల్లి రాజయ్య , బాలయ్య , ఎండి ఫాతిమా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్య లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఆధార్ కలిగిన పిల్లవాడికి ఆపర్ ఐడి ఎంటర్ చేయాలి
- ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం షెడ్యూల్ లో భాగంగా ఈరోజు ఆధార్ కార్డు కలిగిన ప్రతి పిల్లవాడికి అపార ఐ డి నెంబర్ చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వరూప తెలిపారు. శనివారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేట అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తల్లులు గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని అందరూ ఆరోగ్య లక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని 1000 రోజుల ప్రాముఖ్యత ను గురించి అవగాహన కల్పించారు. కిషోరబాలికలు, బలమైన ఆహారం తీసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ , ప్రైమరీ స్కూల్ టీచర్,అంగన్వాడి టీచర్స్ మమత,అనిత ,కనకమ్మ, ఆశా అనిత,తల్లులు కిషోరబాలికలు పాల్గొన్నారు.

# వరి పైరు పై ఉల్లికోడు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

.....వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



**తొగుట సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** వానాకాలం వరి సాగుపై ఉల్లికోడు చీడ సోకకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులకు సూచించారు. శనివారం పెద్ద మాసాన్ పల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొట్ట మరియు కంకి బయటికి వచ్చే దశలో ఉందని, వరి పైరును గమనిస్తే అక్కడక్కడ వరికి ఉల్లికోడు ఆశించినట్లు నిర్ధారణ అయిందని, సాధారణంగా వర్షాలు ఆలస్యమయి నాట్లు ఆలస్యంగా వేసినప్పుడు వరి పేరుపై ఈ ఉల్లికోడు చీడ వ్యాపిస్తుందని, ఇది నారుమడి దశ, పిలక దశలో ఎక్కువగా ఆశిస్తుందన్నారు. ఉల్లికోడు వల్ల పిలకలు ఉల్లికాడలలాగా పొడవాటి గొట్టాలుగా మారి, ఆ పిలుకలకు కంకులు ఏర్పడవన్నారు. సకాలంలో దీనిని అరికట్టకపోతే దిగుబడులపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఒక దుబ్బుకి ఒక ఉల్లి కోడు సోకిన పిలుక ఉన్నట్లయితే ఆర్థిక నష్టం పరిమితికి మించి చేరుకున్నట్లు గా గమనించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకోసం ఫిప్రోనిల్ 5 శాతం, ఎస్.సి 2.5 మి.లీ చొప్పున ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ట్రెస్మా ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలు



**సిద్దిపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి ):** స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణంలో పెద్ద ఎత్తున శు భ్రతా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్దిపేట ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ముందుకొచ్చింది. ఈనెల 25వ తేదీన పట్టణంలోని ప్రధాన కూడళ్లలో 50 ప్రదేశాల్లో 50 విశిష్ట కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచడం, పట్టణాన్ని పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత కుమార్ , ట్రెస్మా సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ట్రెస్మా పట్టణ అధ్యక్షుడు మోతుకు నరేష్ కుమార్, బెల్లంకొండ చిన్న, ఇతర పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

## మైనారిటీ వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**సిద్దిపేట , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** మైనారిటీ వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు వహీద్ ఖాన్ అన్నారు. శనివారం అయన మాట్లాడుతూ మైనారిటీ వర్గాల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రెండు కొత్త పథకాలు హర్షణీయమన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ అభివృద్ధి , సంక్షేమాన్ని సమతుల్యంగా కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.రెండు కొత్త పథకాలను అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, అడ్వైజర్ షబ్బీర్ అలీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబెదుల్లాహ్ కొత్వాల్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన సింగోజు



**సిద్దిపేట , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర బీసీ బహుజన సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సింగోజు మురళీకృష్ణ ఆచార్యులు శనివారం రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ కులాల ఆత్మగౌరవం, బీసీలు మరియు కుల వృత్తిదారుల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కమిషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు మురళీకృష్ణ ఆచార్యులు పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

# సాహితీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సాహితీ జూనియర్ కళాశాల, శ్రీ యువ చైతన్య డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని పల్లెలో జరిగే సంప్రదాయ వాతావరణాన్ని కళాశాల ప్రాంగణంలో అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్ మాట్లాడుతూ...పువ్వులు పూజించే సంప్రదాయం మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక, కుల మత భేదం లేకుండా అందరం కలిసికట్టుగా బతుకమ్మ ఆడటం విశేషం" అని అన్నారు. రానున్న దసరా సెలవుల్లో విద్యార్థులు చెరువులు, కుంటలు వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వేడుకను సందడిగా మార్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేష్ కుమార్ చారి, అనిల్ కుమార్, నాగరాజు, ప్రతాప్, బాలాజ్, నాందేవ్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకి ఎమ్మెల్యే శంకుస్థాపన

**నూతన గ్రామ పంచాయతీ భవనానికి మరియు అంగన్వాడి బావనానికి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి శంకుస్థాపన**

**బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో 20 మంది ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక**




**నారాయణఖేడ్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని హుక్రన(జి) గ్రామంలో శనివారం రోజు నూతన గ్రామ పంచాయతీ భావనం, అంగన్వాడి భవన నిర్మాణనికి ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హుక్రన(జి) గ్రామం అంటేనే కాంగ్రెస్ పార్టీ అభిమాన గ్రామము అని ఈ గ్రామానికి ఏం చేసిన కాంగ్రెస్ పార్టీ చేసిందని ఎమ్మెల్యే అన్నారు. గత పది సంవత్సరాల కాలం అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం గ్రామానికి పంచాయతీ భవనం నిర్మించకపోవడం దుర్మార్గపు పాలనకు నిదర్శనం అని ఎమ్మెల్యే అన్నారు. కనీసం అంగన్వాడి భవనం కూడా నిర్మించలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. హుక్రాన(జి) గ్రామానికి మొత్తం 8 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇంకా అవసరమైతే ఇంకా 10 ఇండ్లు పేదల కోసం ఇవ్వడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జి.హుక్రన గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నుండి 20 కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, తాహెర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శ్రీకాంత్ రెడ్డి, పవన్ యూత్ కాంగ్రెస్ నాయకులు, డి.వెంకట్ రామ్ రెడ్డి, ఆర్.లక్ష్మ రెడ్డి, ఆర్.బసి రెడ్డి, డి.నాందేవ్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, సంగ రెడ్డి, సుభాష్, బి.నగేష్, బి.రాములు, బి.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ స్వామి ని దర్శించుకున్న అదనపు కలెక్టర్ మాధురి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డి.మాధురి శనివారం కొడకంచి గ్రామంలోని పురాతన ఆలయమైన శ్రీ ఆదినారాయణ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్ర, ప్రత్యేకతలను వివరించారు. స్వామి వారి కటాక్షంతో సమాజం అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిన్నారం తహశీల్దార్ దేవదాస్, ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ, ఈఓ ఉమామహేశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ రామోజీరావు, వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో హౌస్‌కీపర్స్ వారోత్సవాలు






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం రోజు అంతర్జాతీయ హౌస్‌కీపర్స్ వారోత్సవాలను నిర్వహించారు. ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, పచ్చగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించే హౌస్‌కీపింగ్ సిబ్బందిని గౌరవించే లక్ష్యంతో ఈ వేడుకలను జరిపారు. మ్యూజికల్ చైర్స్, బిస్కెట్ బాల్, వాటర్ రీఫిల్లింగ్, బెడ్ మేకింగ్, బెలూన్ బ్రేకింగ్ వంటి పలు వినోదాత్మక పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హౌస్‌కీపింగ్ సిబ్బంది ప్రతిభను వెలికి తీయడంతో పాటు వారిలో స్నేహభావాన్ని పెంపొందించారు. సేవా మైలురాళ్లు, నిబద్ధతతో చేసిన కృషిని గుర్తిస్తూ ప్రత్యేక అవార్డులను ప్రదానం చేశారు. 'ఈ ఏడాది ఉత్తమ పనితీరు' కేటగిరీలో విశేషంగా పనిచేసిన వారికి ప్రత్యేక సత్కారాలు అందజేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పాల్గొని విజేతలను సత్కరించారు. హౌస్‌కీపింగ్ బృందం అవిశ్రాంత కృషిని ప్రశంసిస్తూ, వారి అంకితభావమే విశ్వవిద్యాలయ అభివృద్ధికి పునాది అని ఆరు పేర్కొన్నారు.

# శ్రీ సాయి చైతన్య స్కూల్ లో ఘనంగా బతుకమ్మ దసరా నవరాత్రుల ఉత్సవాలు







**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి..** శ్రీ సాయి చైతన్య స్కూల్లో బతుకమ్మ దసరా నవరాత్రులు కార్యక్రమాన్ని స్కూల్ కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్ ఆధ్వ ర్యంలో ఘనంగా శనివారం నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయినులు సంప్రదా య దుస్తులు ధరించి రకరకాల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి పాఠశాల ఆవరణలో డీజే పాటలతో బతకమ్మ పండగ జరుపుకున్నారు.. రంగు రంగుల ముగ్గులు, పూల అలంకరణ పండుగ వాతావరణాన్ని నెలకొంది... స్కూల్ అధ్యాపకులు బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక గుర్తింపు అని, మహిళల ఆరాధ్య పండుగగా ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు... విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, చిందులు వేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు... బతుకమ్మ సంబరాలు విద్యార్థుల్లో సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంచడమే కాకుండా ఐక్యత, ఆనందాన్ని పంచుతాయని ఉపాధ్యాయులు తెలిపారు... చిన్నారులకు దసరా నవరాత్రుల అమ్మవారి అవతారాలతో తయారు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.. ఈ కార్యక్రమంలో సాయి చైతన్య కరస్పాండెంట్ విగ్రం గంగాధర్ గౌడ్, విగ్రం భూమేశ్వర్ గౌడ్, విగ్రం శ్రీకర్ గౌడ్, ప్రిన్సిపాల్ ఉన్ని కృష్ణన్, రసజ్ఞ, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ లక్ష్మణ శక్తి విమోచన మహోత్సవం నిర్వాహణ సకల జనులకు శుభము కలగాలని. మహారాజ్ పండిత్ పండరి.



**కల్హే ర్. 20.సెప్టెంబర్. టప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రం కల్హేర్ మండలంలోని కృష్ణపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి శ్రీ లక్ష్మణ శక్తి విమోచన మహోత్సవం నిర్వహించారు. సందర్భంగా పలువురు ఆధ్యాత్మిక సద్గురువు బోధకులు.మహారాజులు మాట్లాడుతూ.. గడిచిన ఆరుమాసంల నుంచి . జగద్ కళ్యాణ రాముడు శ్రీరామచంద్రుని చరిత్ర ప్రాముఖ్యత. ఆయన కాలంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్న మహా ఘట్టంలను అతడు చూపిన మార్గములను బోధిస్తూ లోక కళ్యాణం కొరకు కళ్యాణ రాముడికి వెలసిన జగదభిరామిని గురించి ఎంత వివరించిన తప్పేనని సద్గురు మహారాజ్ పండరి తెలిపారు. శ్రీరామ భాగవత పురాణం కార్యక్రమం కొనసాగడం గొప్ప విషయమని కొనియాడారు. గ్రామంలో శ్రీరామ భాగవత పారాయణం చేయడం ద్వారా మంచి జరుగుతుందని ఎక్కడైతే రామనామము. భగవంతుని యొక్క స్మరణ ఏ రూపంలో అయినా ఏ భాషలో అయినా ప్రతిరోజు ప్రతిక్షణం ప్రతిఘడియ జరుగుతుందో ఆ గ్రామం ఆ ఊరు ఆదేశం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందుతుందని సకల దేవతల ఆశీర్వాదములు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ప్రజలు భక్తులు స్త్రీ మూర్తులు చిన్నపిల్లలు పెద్దలు గ్రామస్థులు పాల్గొన్నారు

## ఎస్‌బిఐ భీమా చెక్కు అందజేత




**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి** మల్కాపూర్ గ్రామానికి చెందిన యువకుడు అనిల్ గౌడ్ ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో కుటుంబానికి ఆర్థిక పరంగా కొంత భరోసా కల్పించేందుకు ఎస్‌బిఐ జీవన బీమా సంస్థ ముందుకు వచ్చింది. బీమా క్లెయిమ్ ప్రకారం అనిల్ గౌడ్ కుటుంబానికి రూ. ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లైఫ్ శాఖ అభివృద్ధి అధికారి అక్కపల్లి హేమలత, ఏజెంట్ సాయబుగారి నాగేష్, ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వారు బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా అభివృద్ధి అధికారి హేమలత మాట్లాడుతూ "ప్రతీ ఒక్కరూ భవిష్యత్ భద్రత కోసం జీవన బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇలాంటి పథకాలు కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలుస్తాయి. ఆకస్మిక మరణం, అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సందర్భాల్లో ఈ బీమా ఎంతగానో తోడ్పడుతుంది అని తెలిపారు.అలాగే ఏజెంట్ సాయబుగారి నాగేష్ మాట్లాడుతూ ఈ సహాయం ద్వారా అనిల్ గౌడ్ కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభించింది. గ్రామీణ ప్రజలు కూడా బీమా పథకాలపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ భవిష్యత్‌ను సురక్షితం చేసుకోవాలి. బీమా చేయించుకోవడం వల్ల ఎప్పుడైనా జరిగే అనుకోని సంఘటనలలో కుటుంబానికి పెద్ద ఆర్థిక అండగా ఉంటుంది అని పేర్కొన్నారు...

## పలు పాఠశాలలో దసరా బతుకమ్మ సంబరాలు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని సాయి హై స్కూల్‌లో శనివారం దసరా బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. స్కూల్ కరస్పాండెంట్ రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో పాల్గొని పాఠశాల ఆవరణ మొత్తం పండుగ వాతావరణంగా మారింది. రంగురంగుల పూలతో విద్యార్థులు బతుకమ్మలు పేర్చి సాంప్రదాయ గీతాలు ఆలపించారు. చిన్నారులు సాంప్రదాయ వేషధారణలో బతుకమ్మ చుట్టూ కోలాటాలు ఆడి సందడి చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం సాయి హై స్కూల్‌లో దసరా బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహిస్తాం. విద్యార్థులు పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో ఐక్యతను చాటుకోవడం విశేషం" అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణ పూల బతుకమ్మలతో నిండిపోగా, విద్యార్థుల ఆనంద కేరింతలు, అర్షద్వానాలతో పండుగ వాతావరణం అలరారింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశార

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**రేగోడు ప్రజా జ్యోతి (20 సెప్టెంబర్ 2025):** శుక్రవారం రాత్రి సమయంలో రేగోడు పోలీస్ వారు ఏఎస్ఐ శంకర్ మరియు పోలీసు సిబ్బంది రేగోడ్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో పోచారం చౌరస్తా వద్ద పెద్ద తండా నుండి నారాయణఖేడ్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం 12 5726 నీ తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం ఉండడంతో అట్టి బొలెరో వాహనాన్ని డ్రైవర్ తో పాటు పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి శనివారం నాడు సివిల్ సప్లై అధికారు లు పరిశీలించి రేషన్ బియ్యాన్ని సుమారు 25 నుంచి 30 క్వింటాళ్లు తరలిస్తున్న అట్టి బియ్యాన్ని మరియు వాహనాన్ని పంచనామా ద్వారా స్వాధీన పరుచుకుని, అట్టి రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న మెగావత్ రాజు పై కేసు నమోదు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు

# దసరా పండగ కానుకగా దుస్తులను పంచాయతీ. సానిటరీ సిబ్బందికి పంపిణీ





**న్యూ బాంబే కట్ పీస్ సెంటర్ సౌజన్యలతో**

**కల్హే ర్. 20. సెప్టెంబర్ ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని ప్రముఖ వస్త్రా వ్యాపార సముదాయమైన వారు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో చందాపూర్, అనంతసాగర్ గ్రామ పంచాయతీ సానిటరీ సిబ్బందికి, అంగన్వాడీ సిబ్బందికి దసరా పండగకు. కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. న్యూ బాంబే కట్ పీస్ సెంటర్ - నారాయణఖేడ్ వారు ఈ కార్యక్రమానికి సౌజన్యం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ప్రెసిడెంట్ సాయి సంగమేశ్వర్, జోన్ చైర్మన్ రాజ్ కుమార్, సభ్యులు పరమేశ్వర్, రాజేష్ రెడ్డి, పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు కార్యాచరణ పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

**2025-26 వానాకాలం ధాన్య కొనుగోలు జిల్లా లక్ష్యం4. లక్షల 23 వేల మెట్రిక్ టన్నులు**

**జిల్లా వ్యాప్తంగా 503 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**






**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 20 :** వానాకాలం ధాన్యం కొనుగోళ్ళకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్ వానాకాలం ధాన్యం కొనుగోలు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనపై వ్యవసాయ, పౌర సరఫరాలు, సహకార, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ, తూనికలు, కొలతల శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025-26 సీజన్ కోసం రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఈ ఖరీఫ్ లో సుమారు 4.23 లక్షల టన్నుల వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలకు రావటం జరుగుతుందని తెలిపినారు. ఇట్టి ధాన్యం జిల్లాలోని 503 ధాన్యం కొనుగోళు ళ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయబడుతందని అన్నారు. ధాన్యాన్ని సమయానికి దిగుమతి చేయాలని, ధాన్యం దిగుమతికి అవసరమైన 10% బ్యాంక్ గ్యారంటీని మరియు అగ్రిమెంట్లును వెంటనే సమర్పించాలని సూచించారు. అలాగే, మిల్లుల్లో బ్లెండింగ్ మరియు సార్టెక్స్ యంత్రాలను ఏర్పాటు చేయడం, ధాన్యం దిగుమతులు సజావుగా సాగేందుకు తగినంత హమాలీలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలుగకుండ ధాన్యంను వెంటనే దిగుమతి చేసుకోవాలని తెలిపినారు. ఖరీఫ్ 2024-25 మరియు రబీ 2024-25 సి యం ఆర్ ను యఫ్ సి ఐ కు ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు డెలివరీ చేయాలనీ సూచించారు. మరియు ఖరీఫ్ 2025-26 సీజన్ సాఫీగా సాగేందుకు మిల్లర్లు పూర్తి సహకారం అందించాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి కి, వ్యవసాయ అధికారులకు, సహాయ వ్యవసాయ అధికారులకు మరియు హార్వేస్టర్ యజమానులకు పలు సూచనలు చేశారు. 18-20 లోపు ఉండాలని అలాగే బ్లోవేర్ ఎప్పటికీ ఆన్ లో ఉండాలని తెలిపినారు మరి ముఖ్యముగా పంట పక్వానికి రాక మునుపు కోతలు కోయవద్దని తెలిపినారు అలా చేస్తే రవాణా శాఖా అధికారి లైసెన్స్ కాన్సిల్ చేస్తారని ఆదేశించారు. మరియు రైతులకు ఇట్టి విషయంలో అవగాహన కలుగ జేయాలని జిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ సమావేశంలో ,పీ. నిత్యానందం జిల్లా సివిల్ సప్లై అధికారి, జగదీష్ జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్, జిల్లా వ్యవసాయ అధికారి మరియు రవాణా శాఖా అధికారి, టి. చంద్రపాల్ మెదక్ బాయిల్డ్ మిల్లర్స్ అధ్యక్షుడు, వీరేశం రా మిల్లర్స్ అధ్యక్షుడు మరియు మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ వారి నవరాత్రులకు కలెక్టర్ ను ఆహ్వానించిన ఆలయ ఈ ఓ



**మెదక్ (ప్రజాజ్యోతి)20 సెప్టెంబర్:** మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయలలో కొలువై ఉన్న శ్రీ వనదుర్గ భవాని అమ్మవారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 వ తేదీ నుండి 02.10. 2025 వరకు వన దుర్గ భవాని అమ్మవారికి శరన్నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాలని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఏడుపాయల దుర్గామాత ఆలయ కార్యనిర్వహణ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆలయ సిబ్బంది శ్రీనివాస్, ప్రధాన పూజారి శంకర్ పంతులు ఆహ్వానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ను ఆలయ అధికారులు వేద పండితులు ఆశీర్వదించి ఆహ్వాన పత్రికను అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

## ప్రభుత్వ కళాశాల. ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహణ

ప్రిన్సిపల్ విజయరరావు





**కల్హే ర్. 20. సెప్టెంబర్ట ప్రజా జ్యోతి** కల్హేర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు ప్రత్యేకంగా బతుకమ్మ ఏర్పాటు చేశారు. పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. మన రాష్ట్ర సంప్రదాయాన్ని ఉట్టిపడే విధంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించడం సంతోషంగా దాయమని నేటి యుగంలో మన సంప్రదాయాలను మన పండగలను కనుమరుగవుతున్న సమయంలో బతుకమ్మ పండుగ ఉదాహరణ అని కేవలం ప్రపంచంలో పువ్వులను దేవునిగా కొలిచే రాష్ట్రం కేవలం తెలంగాణ ప్రజలేనని ఇది ప్రపంచంలోని వారికి ఆశ్చర్యకరమైన ఉంటుందని ప్రకృతి దేవతకు ఆరాధ్య రూపంలో చూడడమే బతుకమ్మ అని తెలిపారు అనంతరం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ విజయరావు అభినందించారు. కార్యక్రమంలో సిబ్బంది మాధవి పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి








పథకాల ప్రయోజనాలకు యువత ముందుండాలి,,,, ప్రధానమంత్రి క్విజ్ లో పాల్గొనండి,,, నగదు బహుమతులతో పాటు ప్రధాన మంత్రి కలిసి వీలు,,,, మేర భారత్ యువభారత్ వేదికపై యువత చైతన్యం,,, కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలకు ప్రచార కారకులు యువతలే,,,,, ఆర్థిక స్వలంబన కోసం యువత ముందుండాలి,,, , యువజన సర్వీసుల కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి,,,, పోస్టల్ కేంద్ర ప్రభుత్వం కార్యాలయపు తక్కువ పాలసీలను పొందండి పోస్ట్మాస్టర్ నాగేష్,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 20 కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అనేక పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలంటే యువతనే ముందుండి నడిపించాలని మేరా భారత్ యువ భారత్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి అన్నారు, పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అవగాహన నైపుణ్యాలపై యువ సమ్మేళన కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలు అనేకం వల్ల పేద ప్రజలు మధ్య తరగతి వారు నష్టపోతున్నారు అన్నారు. ఈ పథకాలను ముందుకు తీసుకువెళ్లడానికి మేరా భారత్ యువ భారత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపడుతూ యువజనులను ముందుకు తీసుకువెళ్లి వారి ద్వారానే వారి కుటుంబాలకు సమాచారం అందించడం జరుగుతుందన్నారు. యువకులను పరచడమే కాకుండా ప్రభుత్వ పథకాలు ద్వారా ప్రజలను ముందుకు తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. భారతదేశం వెనుకబడిన దేశాల జాబితా నుండి అభివృద్ధి చెందుతున్న దేశాల జాబితాలో మూడో స్థానంలో ఉందన్నారు. ప్రజలు ఆర్థిక స్వలంబన తో ప్రయోజనం పొందాలని ప్రభుత్వం కోరుకుంటున్నారు. ముఖ్యంగా ముద్ర ప్రధానమంత్రి రోజ్గార్ ఇలా ఎన్నో కార్యక్రమాలు ఉన్న ప్రజలకు పూర్తిగా అవగాహన లేకపోవడం వల్ల యువకులను చైతన్య చేసి వారి ద్వారా ప్రచారం నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం మరియు మేరా భారత్ యువ భారత్ సంస్థ ధార ఇలాంటి కార్యక్రమాలను కాకుండా క్రీడలు మరియు యువకులను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలు ఈ సంస్థ కేంద్ర యువజన సర్వీసులు మరియు క్రీడల అవగాహన శాఖ ద్వారా నిర్వహించబడుతుందన్నారు. ప్రధానమంత్రి తో క్విజ్ కార్యక్రమంలో యువకులు అందరూ పాల్గొనాలన్నారు. మూడు సంవత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు ఉన్న యువత అందరూ అర్హులైన ఆయన తెలిపారు క్విజ్ లో పాల్గొంటే ఆర్థిక లాభాలే కాకుండా నేరుగా ప్రధానమంత్రి తో కలిసే వీలు ఉంటుందని ఈ కార్యక్రమాలు అందరు పాల్గొన్నా లని ఆయన కోరారు. రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న పోస్ట్మాస్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశం కనుక యువత ముందుకెళ్లాలని కోరారు విజన్ పెట్టుకుని ఆలోచించాలన్నారు. యువత అత్యున్నతమైన కలలు కనాలని అబ్దుల్ కలాం దారిలో నడవాలని ఆయన అన్నారు పోస్టల్ ఆఫీసులో ఇన్సూరెన్స్తో అవసరం లేదన్నారు. 20 రూపాయల తో రెండు లక్షల పాలసీ ప్రమాద బీమా ఉందని అందులో అందరూ అవగాహన కలిగించి కేంద్ర పథకాలకు ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మై భారత్ యువ భారత్ సిద్దిపేట కార్యక్రమాల అధికారి కిరణ్ రామాయంపేట ప్రోగ్రాం ఆర్గనైజర్ బొంతల సత్యనారాయణ. మై భారత్ యువ భారత్ సహాయక అధికారి రాజు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు రవీందర్. స్నేహ కళాశాల ప్రభుత్వ కళాశాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమం అనంతరం అతిథులకు మెమోటలు అందజేశారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా

రఘురామ ఉయ్యాలో బతుకమ్మ పాట

సాంస్కృతిక సారధి కళాకారుడు మదన్ ని అభినందించిన కలెక్టర్



**మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్, 20 :** కలెక్టరేట్ కార్యాలయం లో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు రూపొందించిన బతుకమ్మ పాటను కలెక్టర్ సందర్భంగా శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణలో అందరికి ఇష్టమైన పండుగ బతుకమ్మ. బతుకమ్మ పాటల్లో తెలంగాణ భాష తియ్యదనం ఉంటుంది. ఎంతో అద్భుతంగా . ఈ పాటకు రచన, గానం, దర్శకత్వం, మదన్ వ్యవహరించడం జరిగిందని. ఈ పాట తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టేలా ఉందని, లిరిక్స్,సింగర్, యాక్టర్స్, మ్యూజిక్, కొరియోగ్రాఫర్, డ్రోన్, అందరూ చాలా బాగా నటించారని కొనియాడారు.

## అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం అభినందనీయం

-పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుభద్రాంగిదేవి



**అందోలు, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** అమ్మ పేరుతో మొక్క నాటే కార్యక్రమం కన్సాన్ పల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయురాలు సుభద్రాంగిదేవి అన్నారు. అందోల్ మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుభద్రాంగిదేవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. నాటిన మొక్కలను విద్యార్థులు సంరక్షించాలన్నారు. నేడు నాటిన మొక్కలే భవిష్యత్‌లో వృక్షాలుగా ఎదిగి స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు సకాలంలో వర్షాలు కూడా కురువడానికి తోడ్పాటునందిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాతరాణి, శైలజా, జి.రాధ, వేణుగోపాల్, సరిత, జయలక్ష్మీ, పిఈటి యాదయ్య, ఆర్ట్ టీచర్ బాల్‌రాజ్, మాజీ ఎంపిటీసీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**వెల్దుర్తి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20** వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయులు విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థినులు ఇంటి నుంచి తెచ్చిన పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు తెలుగు సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు అర్చన, అమూల్య, నవనీత, జయసుధ, వాణిశ్రీ, శైలజ, పద్మజ,సునీత, రేణుకదేవి, సంతోష, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి సాంబయ్య మరియు ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు,నర్సింహారెడ్డి, చార్లెస్, వెంకటరెడ్డి, రాము, ధనరాజ్, విజయమోహనరాజ్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై డిఎస్పి సమీక్ష

**తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ రివ్యూ**

**తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్**

**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 20** తూప్రాన్ డివిజనల్ కార్యాలయంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆగస్టు నెల క్రైమ్ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ వివిధ నేరాలపై సమీక్ష జరిపి, భవిష్యత్ లో తీసుకోవల్సిన చర్యలపై ముఖ్యమైన సూచనలు చేశారు. విచారణలో ఉన్న కేసులు, న్యాయ స్థానాల్లో ట్రయల్ పెండింగ్‌లో ఉన్న కేసులు మరియు నాన్ బైలబుల్ వారెంట్లను త్వరితగతిన తగ్గించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా పూర్తి చేయాలని, ఇవి నేరాల నియంత్రణను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అలాగే గంజాయి, జూదం ఇతర అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదని, ఇలాంటి వాటిని నిరోధించడానికి పహారా బలపరచాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు తమ తమ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేరాల పరిస్థితులను వివరించి, డీఎస్పీ సూచనల మేరకు చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# ప్రమాదాలలో అత్యధిక శాతం యువత మృతి చెందడం బాధాకరం






**మెదక్ ఎంవిఐ శ్రీనివాసరావు ఆవేదన**

**పోతంశెట్టిపల్లిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ శ్రమదానం**

**కొల్చారం (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 20 :** జాతీయ సేవా భవం పెంపొందినప్పుడే దేశ పురోగతికి ఉపయోగపడుతుందని మెదక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శనివారం నాడు మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామానికి ప్రధాన ద్వారం వద్ద ఇరువైపులా పేరుకుపోయిన ముల్ల పొదలను, పిచ్చి మొక్కలను , గడ్డిని తొలగించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, చర్చి, అంబెద్కలో విగ్రహం ఇతర ప్రదేశాల్లో కలుపు మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. అనగాహన కార్యక్రమానికి విచ్చేసిన మెదక్ జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్ఫారెస్టర్ శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మోటరు వాహనంపై అవగాహనా కల్పిస్తూ ట్రాఫిక్రూలో హెల్మెట్ లూ, మోటర్ లైసెన్స్ పలు విషయాలను వివరిస్తూ యువత మృతి చెందిన తీరు మర్చిపోనిరానిదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం 2024 లో జరిగిన వాహన ప్రమాదాలలో 62, వేల మని మృత్యు వాతపడగా ఇందులో 32, వేలు చనిపోయిన వారిలో 850% పైగా యువత ఉండడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి.డి.సి. మెదక్ ఉపాద్యాముడైన రాజాగౌడ్, డా మల్లేశం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ కారణమను పాఠశాల హెడ్ మాస్టర్ ఉమారాని, వసూల్య సిద్దిరాములు, పలువులు పిల్లలు. వారి సందేశాన్ని తెలియచేసాక, రాజాగౌడ్ తన పాటలతో దేశభక్తిని జాతీయ నాయకుల స్ఫూర్తిని అందించారు, - ఎస్ ఎస్ ఎస్ (20)0 యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్లు తెలిపారు, అనంతరం ప్రోగ్రాం ఆపిసర్‌గా వచ్చిన అన్నామలై యూనివర్సిటీకి చెందిన ఎన్ ఎస్ ఎస్ అధ్యాపకులైన. డా. పి. అయోద్య రెడ్డి, సేంతల్ కుమార్‌లు విచ్చేసి విద్యార్థులకు ఉపన్యాసాలను, పర్యావరణ పరిరక్షణ విద్యార్థులకు తెలియజేసి ఉపన్యాసకులకు సర్టిఫికేట్ ప్రధానం ఈ చేసినట్టు జి డి సి ప్రిన్సిపాల్. కే. హుస్సెన్ తెలిపారు. ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన లకార్లతో విద్యార్థులు గ్రామంలో ప్రధాన వీధిలో ఉన్న భారీ ర్యాలీ నిర్వహించారు.

## సమత పాఠశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ పండుగ సంబరాలు.




**కొండాపూర్ ప్రజా జ్యోతి** తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ ముందస్తుగా మండలంలోని మనసాన్పల్లి గ్రామ ప్రైవేటు సమత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సి. ధావల్ రెడ్డి, పాఠశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాలల్లోని విద్యార్థి విద్యార్థులు శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి పాఠశాల ఆట స్థలంలో బతుకమ్మ వృత్తాకారంలో బతుకమ్మ ఆటను ఆడి చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వివిధ ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. సంస్కృతి సంప్రదాయాలకు మన తెలంగాణ రాష్ట్రం నిలయమైందన్నారు. రంగురంగుల పూలను దేవతగా కొలిచి పువ్వులనే బతుకమ్మగా పేర్చి గౌరమ్మను పెట్టి మన తెలంగాణలో దేవతగా కొలిచే బతుకమ్మ సంబరాలు నిర్వహించడం మన అదృష్టమని అన్నారు.

## విజ్ఞాన్ ప్రవేట్ పాఠశాల లో బతుకమ్మ ఉత్సవాల సంబరాలు ప్రారంభం.

ప్రిన్సిపాల్ గైనిక్ గాడి సురేష్ గౌడ్.



**కల్హే ర్. 20. సెప్టెంబర్ ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ అన్ని మండలా గ్రామాల కేంద్రాలలో బతుకమ్మ సంబరాలను మహిళలు గొబ్బియమ్మలు ఆడుతూ బతుకమ్మ సంబరాలకు స్వాగతం పలికారు నేడు పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గైనికాడి సురేష్ గౌడ్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి బతుకమ్మలను అలంకరించి పాటలతో, నృత్యాలతో ఆనందంగా జరుపుకున్నారు. సంప్రదాయ పూల పండుగను చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడించారు.

# వీధి దీపాలు లేక చీకటి మాయంగా మారిన చిమల్ పాడ్

## సార్లు జరా మా గ్రామంలో స్థంబాలకు వీధి దీపాలు అమర్చండి...!

**సిర్గాపూర్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని చిమల్ పాడ్ గ్రామంలో వీధి స్తంభాలకు దీపాలు వెలగడం లేదు. గ్రామంలో ఎక్కడ చూసిన చీకటి మాయంగా మారింది. ముందే వర్ష కాలం చీకటిలో విషపూరితలు సంచారిస్తున్నాయని గ్రామస్థులు భయ బ్రాంతులకు గురవుతు న్నారు. అధికారులు వెంటనే స్పందించి చిమల్ పాడ్ గ్రామంలో స్థంబాలకు వీధి లైట్లు అమర్చాలని గ్రామస్థులు వాపోతున్నారు.



# జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణకు భూసేకరణ వేగవంతం చేయాలి







**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి.**

**సంగారెడ్డి , సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనుల కోసం అవసరమైన భూసేకరణ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో భూసేకరణ అంశంపై వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ , మాధురి లతో కలిసి పాల్గొన్నారు.జాతీయ రహదారి పనులకు అవసరమైన భూసేకరణకు సంబంధించి పెండింగ్ లో ఉన్న అంశాలను ఆయా జిల్లాల వారీగా చర్చించారు. భూములు కోల్పోయిన వారికి అందించాల్సిన పరిహారం, ఇప్పటికే పూర్తయిన పరిహారం చెల్లింపులు, మార్కెట్ రేటు, భూమి అప్పగించడంలో జాప్యం జరుగుతున్న చోట అందుకు గల కారణాల గురించి సీ.ఎస్ కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారుల నిర్మాణాలు, విస్తరణ పనులపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో, భూసేకరణ అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సీ.ఎస్ సూచించారు. ఇప్పటికే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని స్వాధీనం చేసుకోవాలని అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి భూసేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేకరణ విషయంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, జాతీయ రహదారి సంస్థకు భూములు స్వాధీనం చేయాలని ఆదేశించారు. భూసేకరణ కోసం అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని, పనులు చేపట్టేందుకు కాంట్రాక్ట్ ఏజెన్సీలు కూడా సమాయత్తం అయి ఉన్నందున భూసేకరణను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేలా చొరవ చూపాలని సూచించారు. ఆయా సెక్షన్ల పరిధిలో ఎంత పని పూర్తయ్యింది, ఇంకా ఎంత మిగిలి ఉంది, ఎక్కడ పెండింగ్ ఉంది అన్నది పరిశీలన జరుపుతూ, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేందుకు వీలుగా అవసరమైన భూమిని సేకరించి నేషనల్ హైవే అథారిటీకి అప్పగించాలని అన్నారు. అటవీ భూముల సేకరణకు సత్వర అనుమతుల విషయంలో ప్రత్యేక చొరవ కనబర్చాలని సూచించారు. భూ సేకరణ ఇబ్బందులను అధిగమించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని హితవు పలికారు.

# మంజీరా బ్యారేజ్ ను పర్యాటక పర్యావరణ, కేంద్రంగా మారుస్తాం

**మంజీరా బ్యారేజ్ ను సందర్శించిన కలెక్టర్.**

**మంజీరా వైల్డ్ లైఫ్ శాంక్చరి సందర్శన.**



**సంగారెడ్డి , సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా పర్యావరణ పరిరక్షణ విద్య కేంద్రంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి కులబ్ గూర్ సమీపంలో ఉన్న మంజీరా బ్యారేజ్ ను, మంజీరా డ్యాం వైల్డ్ లైఫ్ శాంక్షన్వరి ని జిల్లా కలెక్టర్ సదర్శించారు. ఈ వైల్డ్ లైఫ్ శాంక్చురీ ని హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి నియంత్రణలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా వైల్డ్ లైఫ్ శాంక్చురి ప్రాంతాన్ని కలెక్టర్ పూర్తిగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సి . శ్రీధర్ రావు, నీటిపారుదల శాఖ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జై భీమ్, హెచ్ఎం డబ్ల్యూఎస్ ఎస్ బి డిప్యూటీ జనరల్ మేనేజర్ అజీజుద్దీన్, ఫారెస్ట్ రేంజ్ అధికారి దేవుళ్ళ సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మంజీరా బ్యారేజ్ నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్నదని నాలుగు క్రస్టు గేట్ల ద్వారా నీటిని కిందెల కిందికి విడుదలవుతున్న విషయాన్ని కలెక్టర్ గమనించారు అనంతరం కలెక్టర్ హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి పరిధి లోని ప్రాంతాలను పరిశీలించి వృథా జలాలను నిలువచేసి శుద్ధి చేయడానికి ఏర్పాటు చేసిన చిన్న చెరువును పరిశీలించారు. మంజీరా బ్యారేజ్ ప్రాంతాన్ని భవిష్యత్తులో పర్యాటక పర్యావరణ విద్యార్థులు సంబంధ విషయ కార్యక్రమాలు నిర్వహించడానికి అనువుగా మార్చేందుకు అవసరమైన ప్రతిపానుల సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కర్మచారులకు సన్మానం,,,,

**ఆస్పత్రి రోగులకు పలహార వితరణ,,, వెంకటేశ్వర కాలనీలో హరితహారం కార్యక్రమం,,,,**




ప్రజా జ్యోతి రామాయంపేట సెప్టెంబర్ 20 లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబంధూ రామాయంపేట అధ్యక్షులు వి దామోదర్ రావు మనుమరాలు కుమారి దేవిక పుట్టినరోజు సందర్భంగా పలు సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రి కర్మచారులకు సన్మానం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి లోని పలహారం అందజేశారు శ్రీ వెంకటేశ్వర కాలనీలో హరితహారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తూ ఆయన మాట్లాడుతూ పుట్టినరోజు గుర్తుగా సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం మనస్ఫూర్తి కలుగుతుందని మనం సొంతంగా ఖర్చు చేసుకునే పద్ధతి కాకుండా మనం ఖర్చు చేసి డబ్బును సామాజిక కార్యక్రమాలకు నిర్వహించడం ఎంతో అద్భుతం అనిపిస్తుంది. అని అన్నారు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది వెంకటేశ్వర కాలనీ మహిళలు సతీష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులతో పేదల కళ్లలో వెలుగులు

**10 సంవత్సరాల నిరీక్షణకు తెర**

**కొండాపూర్ మండలంలో సుమారు 10,60 కొత్త కార్డులు**

**.మొత్తం సంఖ్య 13 300**

**పేదల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే**

**కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గౌడిచెర్ల నర్సింలు.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి.** పేదల కళ్లల్లో సంతోషం, ముఖాల్లో వెలుగులు నింపే విధంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతోంది. పదేళ్లుగా ఎదురుచూస్తూ "కోటి ఆశలతో" నిరీక్షించిన వేలాది కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులు అందజేస్తోంది. మండలంలో కొత్తగా 10,60 కార్డులు ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 13,300 రేషన్ కార్డులు ఉండగా, తాజాగా 10,60 కొత్త కార్డులు మంజూరయ్యాయి. రేషన్ కార్డుల ప్రక్రియ నిరవధికంగా కొనసాగుతోందని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి హరిదాస్ పూర్ మాజీ సర్పంచ్, రేషన్ డీలర్ నర్సింలు తెలిపారు.అప్లికేషన్ ప్రక్రియ సులభం రేషన్ కార్డు పొందాలనుకునే వారు మీ సేవ కేంద్రాలు ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని రెవెన్యూ కార్యాలయంలో అందజేయాలని. తెలియని వారికి ఆయా గ్రామాల రేషన్ డీలర్లు, కాంగ్రెస్ నాయకులు సహకరిస్తారని చెప్పారు.రేషన్ కార్డు సంక్షేమ పథకాలకు ద్వారం రేషన్ కార్డు ద్వారా ప్రభుత్వంచే అందజేయబడే సన్న బియ్యం పంపిణీ, 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య భీమా, అనేక సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని తెలిపారు.గత ప్రభుత్వ వైఫల్యం ప్రస్తుత ప్రభుత్వ న్యాయం గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయని పూర్వ ప్రభుత్వ వైఫల్యాన్ని గుర్తు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పేదల పక్షాన నిలిచి వారి ఆశల్ని నెరవేర్చిందని పేర్కొన్నారు.దసరా కానుకగా ఇందిరమ్మ చీరలు త్వరలో మహిళా మణులకు ఇందిరమ్మ చీరల పంపిణీ జరగనుందని, తెలిపారు.

# పండగకు ఊరెళ్తున్నారా.. జర భద్రం

: సీఐ వెంకట్ రెడ్డి

దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి

రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ...పరిమిత వేగంలో ప్రయాణించండి

మద్యం సేవించి వాహనం నడపరాదు రాత్రి పూట డ్రైవింగ్

ప్రత్యేక శ్రద్ధ వహించండి పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి సీఐ వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి స్థానిక కార్యాలయంలో పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ... సిర్గాపూర్/కంగ్టి/కల్హేర్ మండల, మండల పరిధిలోని ప్రజలు దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలావరకు సొంత గ్రామాలకు కానీ, ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా భావించి దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. వాహనాల్లో ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి సూచించారు. నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం, ఊర్లకు వెళ్ళినప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి, విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరుల కు చెప్పకూడదని, ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయ్యాలి. రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలి. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయ్యాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారికి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్లు ప్రజలు తమ సెల్ ఫోన్ లల్లో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ (లేదా) సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. దూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, సమీప పోలీసు స్టేషన్ లలో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలోనైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని సీఐ వెంకట్ రెడ్డి అన్నారు.

# కళ చెదురుతున్న క్లాక్ టవర్

-చారిత్రాత్మక కట్టడం పై ఏపుగా పెరుగుతున్న చెట్లు-పట్టించుకోని అధికారులు

-గత ప్రభుత్వం లో భారీగా నిధులు వెచ్చించి తూతూ మంత్రంగా రక్షణ చర్యలు


-జోగిపేట కు ప్రత్యేక గుర్తింపునిచ్చే చారిత్రాత్మక కట్టడాన్ని కాపాడాలని కోరుతున్న స్థానికులు

**అందోలు, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):** జోగిపేట పట్టణానికి ప్రత్యేక గుర్తింపునిచ్చే చారిత్రాత్మక కట్టడం క్లాక్ టవర్ కళ తప్పుతుంది. క్లాక్ టవర్ పై చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరుగుతూ క్లాక్ టవర్ పెచ్చులూడే లాగా చేస్తున్నాయి. జోగిపేట కు మధ్యలో మధ్యరంగం వద్ద ఉన్న ఈ ప్రఖ్యాతిగాంచిన చారిత్రాత్మక కట్టడం పట్టణానికి ప్రత్యేక గుర్తింపునిస్తుంది. 150 సంవత్సరాల చరిత్ర కలిగిన క్లాక్ టవర్ పై చెట్లు, పిచ్చి మొక్కలు పెరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. గత ప్రభుత్వంలో భారీగా నిధులు వెచ్చించి తూతూ మంత్రంగా రక్షణ చర్యలు చేపట్టి చేతులు దులుపుకున్నారు. చారిత్రాత్మకమైన క్లాక్ టవర్ ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

**12 లక్షలతో వ్యయంతో పనులు చేపట్టినా ఫలితం శూన్యం**

**-జోగిపేట పట్టణ స్థానికుడు గోపనపల్లి శివశంకర్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చారిత్రాత్మక కట్టడానికి వన్నె తీసుకువస్తాం అంటూ భారీగా నిధులు కేటాయించి తూతూ మంత్రంగా పనులు జరిపించారు. కేవలం సిమెంటు పూతకు 12 లక్షల నిధులు కేటాయించి, క్లాక్ టవర్ కు నాలుగు వైపులా గడియారాలు బిగించారు. ఈ మాత్రం పని చేయడానికి 12 లక్షల ప్రజాధనాన్ని వృధా చేశారు. క్లాక్ టవర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టి ఐదు సంవత్సరాలు కూడా గడవకముందే పరిస్థితి మొదటికి వచ్చింది. క్లాక్ టవర్ పై మొక్కలు పెరగడం వల్ల పెచ్చులు ఊడుతున్నాయి. రాణి శంకరమ్మ హయాంలో పట్టణానికి నలువైపులా రక్షణగా నిర్మించిన గౌనీలలో రెండు పూర్తిగా ధ్వంసమైనదని. మిగిలి ఉన్న రెండు గౌనీలను, క్లాక్ టవర్ ను భవిష్యత్ తరాలకు




జోగిపేట గుర్తులుగా మిగిల్చేందుకు వీటినీ కాపాడుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, అధికారులు తక్షణ చర్యలు తీసుకొని చారిత్రాత్మక కట్టడాల ఉనికిని కాపాడేందుకు రక్షణ చర్యలు చేపట్టాలి. చారిత్రాత్మక కట్టడాలపై పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి వీటిని శాశ్వతంగా చెక్కు చెదరని నిర్మాణాలుగా మలచాలని జోగిపేట పట్టణ స్థానికులు గోపనపల్లి శివశంకర్ ప్రజా జ్యోతితో మాట్లాడిన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పల్లెకు కొత్త అందాన్ని తీసుకొచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండగ అన్నారు. ఎంగిలిపుల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే పండగను ఆడబిడ్డలంత ఒక దగ్గరికి చేరి పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాల మధ్య ఆటపాటలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## కృష్ణవేణి మాంటిస్సోరి హైస్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు




**హుస్నాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినిలు సాంప్రదాయ పద్ధతుల్లో వచ్చి బతుకమ్మలను అందంగా పేర్చి చక్కగా ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. అనంతరం ప్రిన్సిపాల్ అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ వివిధ రకాల పుష్పాలతో బతకమ్మలను పేర్చడం ద్వారా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుందన్నారు. అదేవిధంగా మనుషులంతా పుష్పాల మాదిరిగా కలిసిమెలిసి ఉంటే సమాజం కూడా అంతే గొప్పగా కనిపిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కె. రవీందర్, షాజు థామస్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




**హుస్నాబాద్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం అర్హులైన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. 21 మంది లబ్దిదారులకు 7,50,500 రూపాయల చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంధాల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, చిత్తారి రవీందర్, కోమటి సత్యనారాయణ, చిత్తారి పద్మ, వల్లపు రాజు, పున్న సది, బూరుగు కృష్ణస్వామి, కేశవేణి రమేష్, నాయిని రజిత, గుర్రాల సంజీవరెడ్డి, సావుల రాజయ్య, బత్తుల రవీందర్, గాజుల భగవాన్, పెరుమాండ్ల నర్సాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో గ్రామ పాలనాధికారి దొగ్గల సంతోష్ ఆకస్మిక మరణం




బెజ్జంకి సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి): చిన్న వయసులోనే గుండెపోటుతో గ్రామ పాలనాధికారి ఆకస్మికంగా మరణం చెందడం జరిగింది. మండలంలోని దాచారం గ్రామానికి చెందిన దొగ్గల సంతోష్ (37) ఇటీవల కోహెడ మండలం కూరెళ్ల గ్రామానికి గ్రామ పాలనాధికారిగా నియమితులయ్యారు. శనివారం ఉద్యోగానికి బయలుదేరి వెళ్లే క్రమంలో తన ఇంటిలో గుండెపోటుతో కుప్పకూలి మరణించడం జరిగిందని భార్య దొగ్గల పృథ్వి తెలిపారు. సంతోష్ గత 11 సంవత్సరాలు వీఆర్ఏ గా బాధ్యతలు నిర్వహించి, 2023 నుండి 2025 సంవత్సరం వరకు దుబ్బాక మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ గా పనిచేశారు. నెల రోజుల క్రితం కోహెడ మండలంలోని కూరెళ్ల గ్రామ వీపీఓ గా బాధ్యతలు స్వీకరించారు. విషయం తెలిసిన వెంటనే కోహెడ తహసీల్దార్ సమీర్ అహ్మద్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ దేవేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రాములు, ఇతర రెవిన్యూ



సిబ్బంది చేరుకొని, అతడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియలకు 30,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు. సంతోష్ కు ఒక కుమార్తె, ఒక కుమారుడు కలరు. నిత్యం అందరితో కలివిడిగా ఉండే యువ ఉద్యోగి సంతోష్ ఆకస్మిక మరణంతో దాచారం గ్రామస్థులు, రెవిన్యూ సహ ఉద్యోగులు దిగ్భ్రాంతి చెందారు. అతడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామ మాజీ ఎంపీటీసీ కొలిపాక రాజు కోరారు.

# బతుకమ్మ సంబరాలు షురూ






## -సంస్కృతి సంప్రదాయాల మేళవింపు
## -ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక

కొండపాక, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి):- తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే గొప్ప పండగ బతుకమ్మ. ఏడాది నుండి ఆడపడుచులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే పూల పండగ బతుకమ్మ. తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా అత్యంత సంబురంగా జరుపుకునే పూల పండగ నేటి నుండి ప్రారంభం కాబోతోంది. ఎంగిలి పూల బతుకమ్మ తో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగుస్తుంది. అనాది కాలంగా ప్రకృతి లో లభించే రకరకాల పూలతో జరుపుకునే పండుగకు గొప్ప చరిత్ర ఉంది. "బతుకు అమ్మ" అనే పదం నుంచే "బతుకమ్మ" అనే పేరు వచ్చింది. ఆడపిల్లల జీవితం సుఖసంతోషాలతో ఉండాలని, ఇంటింటికీ సిరిసంపదలు రావాలని ఆకాంక్షిస్తూ బతుకమ్మను పూజిస్తారని పురాణాలు చెబుతున్నాయి. కాకతీయుల కాలం నుంచే బతుకమ్మ పండుగ జరుపుకుంటున్నట్లు ఆధారాలు ఎన్నో ఉన్నాయి. పాలపిట్ట పూలు, గునుగుపూలు, తంగేడు పువ్వులు మొదలైన ఔషధ గుణాలున్న పూలను సేకరించి బతుకమ్మను అలంకరించేవారు. వర్షాకాలం తర్వాత వచ్చే ఆశ్వయుజ మాసంలో, ప్రకృతిని కృతజ్ఞతతో స్మరించుకుంటూ ఈ పండుగ ఆరంభమైందని పెద్దలు చెబుతారు. ఒక జానపద కథ ప్రకారం, చోళ రాజుకు పుట్టిన ఆడపాప మరణించకుండా, "బతుకమ్మా, నువ్వు బతికే వాడివి అవ్వాలి" అని తల్లిదండ్రులు ప్రార్థించారట. అప్పటినుంచే ఈ పండుగను ఆడబిడ్డల పండుగగా, ఆత్మగౌరవ పండుగగా జరుపుకుంటారని మరో కథనం ప్రచారంలో ఉంది.

**పండుగ విశేషాలు**

తొమ్మిది రోజులపాటు ప్రకృతిలో లభించే రకరకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు. మహిళలు గుంపులుగా బతుకమ్మ చుట్టూ చేరి లయ బద్ధంగా చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ శారీరక శ్రమను మరిచిపోతారు.సద్దుల బతుకమ్మ నాడు పెద్ద ఎత్తున బతుకమ్మలను నదులు, చెరువుల్లో నిమజ్జనం చేసి పోయిరా బతుకమ్మా పోయిరమ్మా అంటూ అత్యంత గౌరవంగా సాగనంపుతారు. ప్రతి రోజు చేసే ప్రసాదాలలో అనేక ప్రత్యేకతలు ఉంటాయి. పూలలోని ఔషధ గుణాలు వాతావరణ మార్పుల సమయంలో ఆరోగ్యాన్ని కాపాడతాయని చరిత్ర చెబుతోంది.

## శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



బెజ్జంకి సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉదయం నుండే తంగేడు పూలు, బంతి, చామంతి, గునుగు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి పాటలు పడుతూ, కోలాటాలతో బతుకమ్మను కొలుస్తూ ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ బోనాల పద్మ హజరై మాట్లాడుతూ, మన రాష్ట్ర పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరపడానికి చిన్నారులకు, విద్యార్థి దశ నుండే మన సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నీరజ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



సిద్దిపేట,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):- సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. చిన్నారి విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉదయం నుంచి తంగేడు పూలు,చామంతి, గులాబీ, గునుగు వివిధ రకాల పూలతో..బతుకమ్మలను పేర్చి, నృత్యాలతో, కోలాటాలతో ,ఆడి పాడారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ) స్టేట్ జనరల్ సెక్రెటరీ జగ్గు మల్లారెడ్డి హజరై మాట్లాడుతూ మన రాష్ట్ర పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరపడానికి చిన్ననాటి నుండే విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాన్ని అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు .అనంతరం కోమటి చెరువు వద్ద ఆడి,పాడి బతుకమ్మలను కోమటిచెరువు వద్ద నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌతమ్ పాఠశాలలో పూల పండుగ




సిద్దిపేట , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) : గౌతమ్ మోడల్ స్కూల్ లో బతుకమ్మ పండుగను ముందస్తుగా శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను పేర్చి పాటలతో, ఆటలతో పండుగ సందడి చేశారు. స్కూల్ ఆవరణ మొత్తం రంగురంగుల బతుకమ్మలతో కళకళలాడింది. విద్యార్థినులు తమతమ బతుకమ్మలను అలంకరించి ఒకేచోట పేర్చగా బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించి, తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతను గుర్తుచేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ విద్యాసాగర్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ మహిళల ఆరాధన, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు పెంపొందిస్తాయని తెలిపారు.

# శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు





**బెజ్జంకి సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజు ముందస్తుగా బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉదయం నుండే తంగేడు పూలు, బంతి, చామంతి, గునుగు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి పాటలు పడుతూ, కోలాటాలతో బతుకమ్మను కొలుస్తూ ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ బోనాల పద్మ హజరై మాట్లాడుతూ, మన రాష్ట్ర పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరపడానికి చిన్నారులకు, విద్యార్థి దశ నుండే మన సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకునే విధంగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నీరజ, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఎన్నికల వాగ్దానాలేనా

-పండగ వస్తే బస్ ఛార్జీల మోత



**సిద్దిపేట, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):-** ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులను సైతం ప్రభుత్వం మోసం చేస్తోందని, ఆఖరికి వారి సంక్షేమం మీద శీతకన్ను వేసిందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సాయిరాం సోమిరెడ్డి లు విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పిఏసీఎస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు సాయన్న గారి సుందర్, మోహిజ్ తో కలిసి మాట్లాడారు. మీడియా పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతుందని, కేసీఆర్ హయాంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం వంద కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మందికి అక్రిడేషన్ కార్డులను పంపిణీ చేశారని, పెద్ద ఎత్తున స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ లను ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు ఏండ్లు అయినప్పటికీ సంక్షేమం లేదని,అక్రిడేషన్ కార్డుల పంపిణీ ఊసే లేదన్నారు. జర్నలిస్టుల కు ఇండ్లు లేవని, -పండుగ పేరిట అదనపు బస్ ఛార్జి వసూలు చేస్తూ మహిళలకు సరిపడా బస్సులు నడపటం లేదన్నారు.. ఉన్న వాటిని తొలగించి ప్రత్యేక బస్సుల పేరిట అదనంగా వడ్డించి భారం వేస్తున్నారన్నారు. మహిళలకు 2500 సాయం లేదు, బతుకమ్మ చీరలు లేవని ఆరోపించారు.

# శ్రీవాణి బడిలో "బతుకమ్మ సంబరాలు'

-ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు



**సిద్దిపేట,సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** పట్టణంలోని భారత్ నగర్ శ్రీవాణి స్కూల్ ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఘనంగా జరుపుకునే పండుగ విశిష్టత ఉట్టిపడేలా బతుకమ్మ పండుగను నిర్వహించారు. తెలంగాణ ఉనికిని సంప్రదాయాన్ని తెలియజేసే పండుగగా మహాలయ అమావాస్య మన తెలుగింటి ఆడపడుచులు పూలనే గోపురంగా పేర్చి, శ్రావణమైన గొంతుతో లయబద్ధంగా పాడే పాటలను చేసే నృత్యాలు చూసే వారికి కనుల పండుగ ఉంటుంది. తొమ్మిది రోజులు తొమ్మిది తీరులు ఒకటవ రోజు ఎంగిలిపూల బతుకమ్మ ,రెండవ రోజు అటుకుల బతుకమ్మ ,మూఢవరోజు ముద్దపప్పు బతుకమ్మ ,నాలుగవ రోజు నాన బియ్యం బతుకమ్మ ,ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరవరోజు అలిగిన (అర్రెం) బతుకమ్మ,ఏడవ వరోజు వేపకాయ బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్ద బతుకమ్మ, తొమ్మిదవవరోజు సద్దుల బతుకమ్మ జరుకుంటారని, ఎందుకు ఆ పేర్లు వచ్చాయో విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ బతుకమ్మ పండుగను ముందస్తుగా విద్యార్థిని , ఉపాధ్యాయినీలు తీరొక్కపూలతో బతుకమ్మను పేర్చి, పసుపు ముద్దలతో కొలిచే గౌరమ్మ ఆడపడుచులకు పసుపు కుంకుమలతో సౌభాగంగా ఉండాలని ఆశీర్వదిస్తుందని కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ కడవెరుగు మంజుల రాజనర్సు వివరించారు. వేడుకల్లో పాల్గొని విద్యార్థినిలతో బతుకమ్మ ఆడి ఎంతో మురిసిపోయారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే గొప్ప పండుగని విద్యార్థులు చదువుతోపాటు పండుగ విశిష్టత గురించి తెలియజేస్తూ ఈ పండుగను గత పన్నెండు సంవత్సరాల నుంచి పాఠశాలలో బతుకమ్మ పండుగను జరుపుతున్నామని ముందస్తుగా తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కోమటి చెరువుకు వెళ్లి బతుకమ్మలను గంగమ్మ ఒడిలోకి చేర్చి తమ వెంట తీసుకువచ్చిన సద్దులను ఒకరికొకరు పంచుకొని తమ ఆనందాన్ని ఒకరికొకరు పంచుకున్నారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## చింతమడకలో పూల పండుగకు జోష్

-ఎంగిలి పూల బతుకమ్మకు కవిత రాక



**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** మాజీ సీఎం కేసీఆర్ స్వగ్రామం చింతమడకలో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా హాజరుకానున్నారు. మహిళలతో కలిసి పూల పండుగను మరింత సందడిగా మార్చనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శివాలయం, రామాలయాలలో ప్రత్యేక దర్శనం చేసుకొని రెండు గంటలకు మాజీ సర్పంచ్ పెద్దెల్లి భిక్షపతి నివాసంలో ఎంగిలి పూల బతుకమ్మ పేర్చి మూడు గంటలకు మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొంటారు. సాయంత్రం ఆరు గంటలకు పెద్ద చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేసినంతరం హైదరాబాద్కు తిరుగు ప్రయాణం కానున్నట్లు జాగృతి ప్రతినిధులు తెలిపారు. చింతమడకలో జరుగుతున్న ఈ బతుకమ్మ వేడుకలు ఇప్పటికే గ్రామానికి ఉత్సవ వాతావరణం తీసుకొచ్చాయి. కవిత రానున్నారని తెలిసి గ్రామ మహిళలు, జాగృతి కార్యకర్తలు, స్థానికులు ఉత్సాహంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

## బతుకమ్మ ఏర్పాట్లపై మహిళల హర్షం



**సిద్దిపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** బతుకమ్మ పండుగ సందర్భంగా సిద్దిపేట లోని ఎర్ర చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కమిషనర్ అశ్రిత్ కుమార్ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి, సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేశారు. బతుకమ్మ నిమజ్జనానికి వచ్చే మహిళలకు మంచినీటి సదుపాయం కల్పించాలని, చెరువులు మరియు కుంటల వద్ద విద్యుత్ దీపాలు, ఘాట్లకు రంగులు వేయడం వంటి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం అనంతరం చెత్తను చెరువులో లేదా పరిసరాల్లో వేయకుండా మున్సిపల్ వారు ఏర్పాటు చేసిన చెత్త డబ్బాలలోనే వేయాలని సూచించారు.నిమజ్జన సమయంలో మహిళలు జాగ్రత్తలు పాటించాలని, చిన్న పిల్లలను చెరువు సమీపానికి రానీయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. మహిళల వినోదం కోసం బతుకమ్మ ఆటపాటలకు సౌండ్ సిస్టం కూడా ఏర్పాటు చేయాలని వెల్లడించారు. ప్రతి చెరువు, కుంట వద్ద ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు, కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, బందారం రాజు, నాగరాజు, అధికారులు ప్రేరణ, పృథ్వీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం



-కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.
-దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా.
-సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్.
-10వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.
-దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకులు కాశపోగు జాన్.

రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి దళిత జర్నలిస్ట్ ఫోరం డిమాండ్స్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని, కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం హైదరాబాదు రవీంద్ర భారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ రాష్ట్ర మహాసభలకు మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా సంస్కృతిక శాఖ సారథి చైర్ పర్సన్ డా. వెన్నెల గద్దర్, టూరిజం సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు ఎల్లన్న , కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్, ఓయూ ప్రొ. డా. మేడి రమణ, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దళిత జర్నలిస్ట్ ఫోరం గౌరవ సలహాదారులు కృష్ణారెడ్డి, ఏ.జి.పి మునగరి కృష్ణ, ఏబిసిసి నాయకులు కేతూరి వెంకటేష్, దరువు ఎల్లన్న,ఓయూ నాయకులు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ కరణ్ సింగ్, దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర నాయకులతో కలిసి, మంత్రి వివేక్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి కాక వెంకటస్వామి ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా తను కూడా దళిత జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తను అండగా ఉంటారని ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. వెన్నెల గద్దర్ మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే కలం యోధులందరికీ, దళిత జర్నలిస్ట్ ఫోరం 10వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దరువు ఎల్లన్న మాట్లాడుతూ దళిత జర్నలిస్టులుగా మీరు పని చేస్తున్న ప్రాంతాలలో దళితులపై దాడులు,అత్యాచారాలు జరుగితే వార్తలు రాసి వారికి అండగా నిలవాలన్నారు. గతంలో మీడియా మొత్తం అగ్రకులాల చేతిలో ఉండడంతో దళితులకు అన్యాయం జరిగితే ఎక్కడ వార్తలు



కనిపించేవి కావు. ఇప్పుడు మీడియా రంగం విస్తరించి సోషల్ మీడియా, డిజిటల్ మీడియా, ఆన్లైన్ పత్రికలు, సెల్ ఫోన్ ఆయుధం లాంటి అవకాశాలు పెరిగాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ప్రకారం వార్తలు రాస్తూ సమాజంలో వివక్షత, అణచివేత ఎక్కడ ఉన్న దళిత ఉద్యమాలకు ఆత్మగౌరవంతో దళిత జర్నలిస్టులు ఐక్యంగా అండగా నిలవాలని తన మాట పాటలతో క్లుప్తంగా వివరించారు. దుర్గం భాస్కర్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు దళిత, తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులకు అండగా నిలుస్తూ వారు ఏనలేని పాత్ర పోషించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన అక్షరజ్ఞానంతో మీ పెన్నులను గన్నులుగా చేసి సమాజంలో జరిగే అణిచివేత, వివక్షత, అంటరానితనం పై యుద్ధం చేయాలన్నారు. మీడియా రంగంలో కూడా కుల వివక్షత ఉందని అగ్రకుల జర్నలిస్టులకు పదోన్నతులు, ఉన్నత పదవులు లభిస్తాయని దళిత జర్నలిస్టులు కింది స్థాయిలోనే పని చేస్తున్నారు. అగ్రకుల జర్నలిస్టులు ఎన్నో ఆస్తులు సంపాదించుకుంటే దళిత జర్నలిస్టులు, ఉద్యమకారులు అనారోగ్య సమస్యలను సంపాదించుకున్నారు. రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే మనందరికీ రక్షణ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంలో విలేకరుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జర్నలిస్టులను మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. మంత్రి వివేక్ జర్నలిస్టులకు బ్యాగులను అందజేశారు. జాతీయ అధ్యక్షులు కాశపోగు జాన్, కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులను ఘనంగా శాలువా మమెంటోస్ తో ఘనంగా సన్మానించారు. దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించి, మెమొంటో, సర్టిఫికేట్, బ్యాగ్ లను అందజేశారు. కళాకారుల ఆటపాటలు ఎంతో చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్ట్ ఫోరం తెలుగు రాష్ట్రాల వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్, తెలంగాణ వర్కింగ్ కార్యదర్శి ధనుష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్, జగత్ ప్రకాష్, యాదగిరి, కర్రోళ్ల అన్నమ్మ, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు శ్రీరాముల సుధాకర్, బొల్లం రాజేష్, ర్యాకం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్ ను వైట్ గా మనీ లిక్కర్ కేసులో విస్తుపోయే నిజాలు

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. స్కామ్‌లో బ్లాక్ మనీని వైట్‌గా మార్చడం, విదేశాలకు తరలించారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి వివిధ సూట్‌కేసు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టారనే అనుమానాలు ఉన్నాయి. వాటిని నిగ్గుతేల్చే పనిలో పడింది ఈడీ. అందుకే ఈ ఉదయం నుంచి దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఈ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపణలు ఎదుర్కొంటున్న మనీలాండరింగ్ మధ్యవర్తులపై ఫోకస్ పెట్టింది. అందుకే గురువారం ఉదయం నుంచి హైదరాబాద్, ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటకతో సహ దేశవ్యాప్తంగా ఉన్న అనుమానితుల ఇళ్లు ఆఫీసులపై సోదాలు నిర్వహించింది. ఇరవైకి పైగా ప్రాంతాల్లో ఏక కాలంలో ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8 ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది. ముందు ఈ స్కామ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఆ సిట్ చేసిన దర్యాప్తు, నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ జోక్యం చేసుకుంది. ఇందులో మనీలాండరింగ్ ఆరోపణలు ఉండి, భారీగా నిధులు దారి మళ్లించారనే అనుమానాలు వ్యక్తం చేయడంలో కేసను టేకప్ చేసింది. బినామీ సంస్థలు, షెల్ కంపెనీలు హవాలా ప్రక్రియ ద్వారా దాదాపు ?3,500 కోట్లు మళ్లించారనే ఆరోపణలు ఉన్నాయి.

## తై బజార్ వేలం రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ దే.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల కూరగాయల మార్కెట్లో తై బజార్ వేలంను రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల, మాంసం మార్కెట్ ను శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కూరగాయల వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని గమనించి తన హయాంలో విజిటేబుల్ మార్కెట్ తై బజారు వేలంను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన కూరగాయల విక్రేతలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి మార్కెట్ లో కూరగాయలు విక్రేతలకు ఫ్యాన్స్, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడలతోనే శరీరక దృఢత్వంజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలోజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు.క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృఢంగా ఉండాలన్నారు.ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషిచేయాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని కోరారు.ఈరోజు క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు వాలీబాల్ బాలురు 9 జట్లు బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు. దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన, మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , డిఆర్డిఓ రఘువరన్ , జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జగన్ చుట్టూ చక్రబంధం

**విజయవాడ :** వైసీపీ చీఫ్ వైఎస్ జగన్ చుట్టూ చక్రబంధం బిగుసుకుంటుందా? అంటే అవుననే అంటున్నారు. అనేక విషయాలు జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పేట్లు లేదని సంకేతాలు కనిపిస్తున్నాయి. జగన్ పై కేంద్ర ప్రభుత్వం వైఖరి మారినట్లు కనపడుతుందంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి కొంత కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు వేగంగా అడుగులు వేయడం చూస్తుంటే జగన్ కు కష్టాలు చుట్టుముడుతున్నట్లే కనిపిస్తుంది. ఎందుకంటే గత వారం రోజుల నుంచి జరుగుతున్న ఘటనలు ఇందుకు కారణమని వైసీపీలోని చాలా మంది నేతలు భావిస్తున్నారు. జగన్ చుట్టూ చక్రబంధం వేస్తున్నట్లే కనిపిస్తుంని పార్టీకి చెందిన సీనియర్ నేత ఒకరు చేసిన వ్యాఖ్యలను బట్టి అర్థమవుతుంది. చంద్రబాబు నాయుడు పక్కా పొలిటికల్ లీడర్. తాను జగన్ పై ఏదో కేసులు పెట్టి జైలుకు పంపితే అది సానుభూతిగా మారి జగన్ కు వరంగా మారుతుంది. రాజకీయంగా నష్టం జరిగేది టీడీపీకే. అందుకే ఈసారి ఆ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపైన పెట్టినట్లు కనిపిస్తుంది. దానివల్ల సానుభూతి గ్రాఫ్ చాలా వరకూ తగ్గించే వీలుందన్నది చంద్రబాబు అంచనా. గతంలో తనను 52 రోజుల పాటు జైలులో వేయడంతోనే ఈసారి టీడీపీకి అంత గా ప్రజలు పట్టం కట్టారు. అదే పద్ధతిలో తాను వెళితే.. అదే సానుభూతి జగన్ కు చేరుతుందని అంచనా వేసిన పెద్దాయన ఇప్పటి వరకూ ఎలాంటి కేసుల విషయంలో దూకుడు ప్రదర్శించలేదు.

# బాలుర ఉన్నత పాఠశాల లో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు.

కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్ .



దౌల్తాబాద్ సెప్టెంబర్ 20 : ప్రజా జ్యోతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఘనంగా హిందీ దినోత్సవం వేడుకలను నిర్వహించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చామకూర అనిల్ కుమార్. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ మాట్లాడుతూ. హిందీ జాతీయ భాషగా ప్రసిద్ధి చెందిందని మాతృభాషతోపాటు హిందీ భాష కూడా చాలా ప్రాముఖ్యమని అన్నారు.దేశం మొత్తంలో ఎక్కడికి వెళ్లినా దేశభాష హిందీయే మాట్లాడతారని విద్యార్థి జీవితంలో భవిష్యత్తులో హిందీ భాష ఎంతో తోడ్పడుతుందని సూచించారు .పాఠశాల స్థాయిలోనే భాషపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. తన విద్యార్థి జీవితంలో తన గురువులు హిందీ ఏ విధంగా బోధించారో విద్యార్థులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు విజయ్ కృష్ణ, అంబిక సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి ,మహేష్ రెడ్డి, ఉపాధ్యాయులు మల్లేశం, కృష్ణ ,దశరథం, విష్ణు ,హరికృష్ణ, శివరాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడమే పండుగలు

- బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న విద్యార్థులు
- సరస్వతి గ్లోబల్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు
- ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి , సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** ఓవైపు పండుగల ప్రత్యేకతలు తెలియజేస్తూ, మరోవైపు విద్యాభ్యాసంలోను దూసుకెళ్తూ అందరిని ఆకట్టుకుంటుంది ఆ పాఠశాల , పండుగకు ముందుగానే ఆ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. రంగురంగుల వస్త్రాలు ధరించి చిన్నారులు బతుకమ్మ ఆటలు ఆడుతూ ఆకట్టుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం పై విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దుబ్బాక పట్టణంలోని సరస్వతి గ్లోబల్ స్కూల్ లో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. తరగతి గదిలో బతుకమ్మ విశిష్టతను తెలియజేస్తూ పూలతో బతుకమ్మను విద్యార్థులచే ఉపాధ్యాయులు పేర్చారు. బతుకమ్మ వేడుకల్లో పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రంగురంగుల పూలను ఒకచోట బతుకమ్మగా పేర్చి, భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన విశిష్టతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తుగానే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకల్లో విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మ ఆటలతోపాటు కోలాటాలు ఆడడం అందరినీ ఆకట్టుకున్నాయి. బతుకమ్మ సంబరాలతో విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కలగడంతో పాటు పండుగ ప్రత్యేకతను తెలుసుకోవడం స్పష్టంగా కనిపించింది. ఉదయం నుండే పువ్వులను సేకరించడం వాటిని బతుకమ్మగా పేర్చడం, పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడటం ఇలా విద్యార్థులు పండుగ విశిష్టతను తెలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. సరస్వతి గ్లోబల్ స్కూల్లో ప్రతి పండుగను ఘనంగా విద్యార్థులతో నిర్వహించి అందరిని ఆకట్టుకునేలా చేయడంతో పాటు విద్యాభ్యాసంలోను ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి , విద్యార్థులు పాల్గొన్నారు

# చేర్యాలలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం వినతిపత్రం




చేర్యాలసెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి): చేర్యాల పట్టణ కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల ప్రాంతానికి న్యాయం చేయాలని కోరుతూ సిపిఐ చేర్యాల మండలం కమిటీ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా రెవెన్యూ అధికారి నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ.. తాలూకా, నియోజకవర్గ కేంద్రంగా మున్సిపాలిటీగా ఉండి చరిత్ర కలిగినటువంటి ప్రాంతమైన చేర్యాల పట్టణ కేంద్రంలో ప్రజల అత్యవసర సేవలో భాగమైన అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాల ప్రజలకు న్యాయం చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రానికి సుమారు 40 కిలోమీటర్ల నుంచి అగ్నిమాపక వాహనం రావాలంటే గంట సమయం పడుతుందని, సరైన సమయానికి సంఘటన స్థలానికి చేరుకోలేక విలువైన ప్రాణ, ఆస్తి నష్టం జరిగి ప్రజలు ఎంతో నష్టపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన చేర్యాల పట్టణంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు రిక్కల మహిపాల్ రెడ్డి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈ నెల 22 న ఉచిత వైద్య శిబిరం

....... తొగుట వైద్యాధికారి రాధాకిషన్



**తొగుట సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):** తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 22 న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తొగుట వైద్యాధికారి రాధాకిషన్ తెలిపారు. ఆరోగ్య మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా సోమవారం తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించబడే హెల్త్ క్యాంపులో చర్మవ్యాధి నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, గైనకాలజిస్ట్, చెవి ముక్కు గొంతు వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో పాల్గొనేవారు మధ్యాహ్నం 12:30 గంటల లోపు ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. తొగుట మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు. వైద్య శిబిరానికి వచ్చే వారు వారి ఆధార్ కార్డు ను తీసుకొని రావాలన్నారు.

## లిటిల్ ఫ్లోర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలు




నంగునూరు సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి బతుకమ్మ సంబరాలు లో భాగంగా శనివారం నాడు మండల పరిధిలోని పాలమాకుల లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఉదయాన్నే విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల పూలను తీసుకొని వచ్చి సాంప్రదాయాన్ని అద్దం పట్టేలా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వర్గీస్ డైరెక్టర్ సత్యం లు మాట్లాడుతూ పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి “ పొన్నం” కు ఆహ్వాన పత్రిక అందజేత



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈ నెల 22 వ తేదీన ప్రారంభం కానుండగా, శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా మంత్రిని అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. కాగా ఈ నెల 29వ తేదీ మూల నక్షత్ర విశేష పూజలో పాల్గొననున్నట్లు మంత్రి పొన్న ప్రభాకర్ స్పష్టం చేశారు.

# కరాటే మాస్టర్ పాషాకు ఘన సన్మానం

**చేర్యాల,సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):** కరాటే బెల్టు టెస్ట్ టోర్నిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకునూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచడంతో పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు, కరాటే మాస్టర్ డాక్టర్. మొహమ్మద్ సాజిద్ పాషాను విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు. శనివారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శనిగరం వీరస్వామి అధ్యక్షతన జరిగిన పేరెంట్స్- టీచర్స్ సమావేశంలో పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల చేర్యాలలోని రేణుక గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించి ఆకునూరు విద్యార్థులచే ప్రభంజనం సృష్టించిన పాషా కు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. వారు విద్యార్థులకు ప్రతిరోజు ఉదయము 6 గంటలకు విచ్చేసి ఆత్మరక్షణకై బాల బాలికలకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తూ వారిని తయారు చేస్తున్న సందర్భంలో గ్రామ ప్రజలు



అందె అశోక్, సూర రాజు, సూర సంపత్, అందె నాని, కొమ్ము రవి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు టీవీ నారాయణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాషాను అభినందించారు.

# రాయపోల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి.

**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** పువ్వులనే పూజించే గొప్ప సాంస్కృతి సంపదాయం ప్రపంచంలో ఎక్కడా లేదని తెలంగాణ రాష్ట్రంలోనే ఉండటం ఎంతో గర్వకారణమని,సంస్కృతి సంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేయడం పాఠశాలల కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం సాహిత్యాన్ని పరిరక్షించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలం రాయపోల్, రాంసాగర్, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత, మంతూర్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంగేడు, గునుగు, చామంతి తోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా తీరొక్క పూవోలే తీసుకువచ్చి పాఠశాలలోనే రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చి తయారు చేశారు. తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగను అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుందని,అందులో భాగంగానే చిన్నారి విద్యార్థులకు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను నేర్పించుటకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలో బతుకమ్మ సంబరాలకు సహకరించిన తల్లిదండ్రులకు తీరొక్క పూలతో





బతుకమ్మలను పేర్చి ఆటపాటల్లో పాల్గొన్న విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మలను ఆటపాటలతో చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు వేల రూపాయలపెన్షన్ను వెంటనే అందించాలి

-వికలాంగుల హక్కుల పోరాట సమితి

మండల అధ్యక్షులు మాసాన్ పల్లి ప్రభాకర్.

**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** వికలాంగులకు ఫెన్షన్ దారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ పెంచి ఇవ్వాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మాసాన్ పల్లి ప్రభాకర్ అన్నారు.శనివారం రాయపోల్ మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 22 నెలలు గడుస్తున్నా అమలు చేయలేదు.కాబట్టి వారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరెన్నో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కులపోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అరికెల సత్తయ్య, మండల ఉపాధ్యక్షులు గల్వ సంతోష్ రెడ్డి, సభ్యులు స్వామి, ఇప్ప నారాయణ,ఇప్ప రాములు, ఐలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు పెద్దల అమావాస్య

పెద్దల కోసం ప్రత్యేకంగా జరుపుకునే పవిత్రమైన రోజు

**కొండపాక సెప్టెంబర్ 20... ప్రజా జ్యోతి ...**మహాలయ అమావాస్య అంటే పితృదేవతల కోసం ప్రత్యేకంగా జరుపుకునే పవిత్రమైన రోజు. ఆశ్వయుజ మాసం మొదలు కావడానికి ముందు వచ్చే అమావాస్యనే మహాలయ అమావాస్య అంటారు. ఈ రోజు పితృకార్యాలు, తర్పణాలు, శ్రద్ధలు చేయడం అత్యంత పుణ్యఫలం కలిగిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. తెలంగాణలో ఈ రోజు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఇళ్లల్లో పెద్దలు పూజలు చేసి, గంగాజలంతో తర్పణాలు చేసి, తమ తల్లిదండ్రులు, తాతముత్తాతలు, పూర్వీకులు అందరికీ నివాళులు అర్పిస్తారు. పితృకార్యాలు చేయని కుటుంబాలు కష్టాలు ఎదుర్కొంటారని, పితృదేవతల కృప వలన సంతానం సుఖంగా ఉంటారని పెద్దలు చెబుతారు. ఈ రోజున తెల్లవారు జామునే స్నానం చేసి, నదులు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లి గంగాజలంతో, తులసి ఆకులతో, నువ్వులు వేసి తర్పణం చేస్తారు. పిండప్రదానం చేసి, గోధుమ రొట్టెలు, అన్నం, పప్పు, వంటివి తయారు చేసి పితృదేవతలకు సమర్పిస్తారు. ఆ తరువాత పేదలకు, బ్రాహ్మణులకు అన్నదానం చేసి, దానం చేయడం ఆనవాయితీ. మహాలయ అమావాస్య తర్వాతే నవరాత్రి ఉత్సవాలు మొదలవుతాయి. అందుకే దీనిని "పితృపక్షం ముగింపు దసరా ఆరంభం" అని కూడా పిలుస్తారు. తెలంగాణలో ఈ రోజు గ్రామాల్లో, ఊర్లలో పూజారులు శ్రద్ధలు చేసి, ఇళ్ల యజమానులు పితృకార్యాలు చేయడం సాధారణంగా కనిపించే దృశ్యం. భక్తిశ్రద్ధలతో పితృదేవతలకు నివాళులు అర్పిస్తే వారసులకు ఆరోగ్యం, ఐశ్వర్యం, శాంతి కలుగుతుందని విశ్వాసం. అందుకే ఈ మహాలయ అమావాస్యను "పెద్దల అమావాస్య" అని కూడా అంటారు.

# రాయపోల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినిలు ఉపాధ్యాయురాలు బతుకమ్మ సంబరాలుపాఠశాల ఆవరణలో నిర్వహించారు శనివారం రాయపోల్ మండల కేంద్రంతో పాటు మండలంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని బతుకమ్మ సంబరాలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఉదయాన్నే విద్యార్థులు ఉపాధ్యాయులు వివిధ రకాల పూలను తీసుకొని వచ్చి సాంప్రదాయాన్ని అద్దం పట్టేలా బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఘనంగా బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు ఈ సందర్భంగా మండలంలో ఉన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ప్రతి సంవత్సరం పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నరసింహారెడ్డి తల్లిమృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబ సభ్యులను పరామర్శించిన

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించగా అట్టి విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగిందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. శనివారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాజీపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎనుముల నర్సింహ రెడ్డి మాతృమూర్తి ఎనుముల లక్ష్మి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందన్నారు. వారి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అధైర్య పడవద్దని మీ కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం నాయకులుహనుమండ్ల రాజీ రెడ్డి,నాయకులు ఇప్ప దయాకర్, రామచంద్రం గౌడ్, భార్గవ్, లక్ష్మారెడ్డి,నందు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం



**చేర్యాల సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):**చేర్యాల మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, అపరిచిత వ్యక్తుల మోసాలు, సామాజిక రుగ్మతలపై చేర్యాల ఎస్ఐ నవీన్, హుస్నాబాద్ షీటీమ్ బృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల ఎస్ఐ నవీన్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.వాట్సప్ వంటి సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకూడదని,ఎవరైనా బ్యాంక్ అధికారులని మాట్లాడుతూ అకౌంటు వివరాలు, ఓటీపీ వంటి ముఖ్య సమాచారం అడిగినా చెప్పకూడదని తెలిపారు.అజ్ఞాత నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను నమ్మొద్దు అని చెప్పారు. అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబరుకు ఫిర్యాదు చేయాలని హెచ్చరించారు.మహిళలు ఎలాంటి వేధింపులకు గురైతే మౌనం వీడి పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం షీటీమ్స్ను ఏర్పాటు చేసి మహిళలకు వేధింపులపై చర్యలు తీసుకుంటోందని తెలిపారు.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.అపరిచితుల మాటలు నమ్మవద్దని, అమాయక ప్రజలను మోసం చేసే వారు ఉంటారు కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని, స్కూల్ పిల్లల ప్రవర్తనను గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సదయ్య ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, బాబు పాల్గొన్నారు.రి

# సిద్దిపేట ఫుట్ బాల్ జిల్లా జట్టు ఎంపిక



**సిద్దిపేట, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):-** ఈనెల 25 నుండి 28 వరకు నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్స్ ఫుట్ బాల్ టోర్నమెంట్ కు సిద్దిపేట జిల్లా ఫుట్ బాల్ జట్టు ఎంపిక అయ్యిందని సిద్దిపేట ఫుట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అక్బర్ నవాబ్ తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట ఫుట్ బాల్ గ్రౌండ్ లో శనివారం ఎంపికలు నిర్వహించామన్నారు. వివిధ మండలాల నుండి ఫుట్ బాల్ క్రీడాకారులు పెద్ద ఎత్తున హాజరయ్యారని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు ఆదివారం నుండి క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## హిందూ సేవా సమితి అధ్యక్షునిగా సాయి వర్ధన్



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి ) :** శ్రీదేవి దుర్గ భవాని నవరాత్రులు పురస్కరించుకొని మిడిదొడ్డి మండల కేంద్రంలోని హిందూ సేవా సమితి నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తోకల సాయి వర్ధన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సాయి వర్ధన్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించలన్నారు. పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంరెడ్డి, సాన తేజ, స్వామి, రాజ్ కుమార్, లింగాల సదానంద రెడ్డి, నరేష్ గౌడ్, కవిరాజ్, అంజి, కమలాకర్ రెడ్డి, అజయ్, చింటు, సంతోష్, ప్రశాంత్, రాజేందర్ తో పాటు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కేసు నమోదు.. రిమాండ్ కు తరలింపు

**మర్కూక్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి)** మహిళ మృతికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలో పాములపర్తి గ్రామానికి చెందిన అయ్యనోళ్ల భూపాల్ రెండు రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన కొండి ఎల్లమ్మను బలంగా నెట్టివేశారు. దీంతో ఎల్లమ్మకు కడుపులో బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతిరాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించామని తెలిపారు.

## మున్సిపాలిటీలోశునకాల నియంత్రణకు చర్యలు

- విడుతల వారీగా శునకనాలు పట్టుకుంటాం
- మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ వెల్లడి



**దుబ్బాక ప్రతినిధి, సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి)** దుబ్బాక మున్సిపాలిటీలో వీధి శునకాల సంచారం అధికం కావడంతో, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... సిద్దిపేటకు చెందిన ఎనిమల్ వెల్ఫేర్ సిబ్బంది తమ వాహనంతో దుబ్బాకకు చేరుకొని, పట్టణంలోని వీధి శునకాలను విడతలవారీగా పట్టుకొని, సిద్దిపేటలోని ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్కు తరలిస్తున్నట్లు తెలిపారు.అక్కడ వీధి శునకాలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, వ్యాక్సినేషన్ నిర్వహించి, వారం రోజులపాటు సంరక్షిస్తామని తెలిపారు. అనంతరం వాటిని తిరిగి దుబ్బాకకు తీసుకువచ్చి, వదిలిపెడతామని తెలిపారు. పట్టణ ప్రజలు కూడా తమకు సహకరించాలని కోరారు.

# రాయపోల్ మండల కేంద్రంలోని నార్కోటిక్ డాగ్స్ తో కిరాణం హెూటల్ షాపులలో తనిఖీలు

-రాయపోల్ ఎస్ఐ కుంచం మానస.

**రాయపోల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు బానిసై యువత తాత్కాలిక ఆనందం కోసం జీవితాలను నాశనం చేసుకోవద్దని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి టీ కొట్టు, పాన్ షాపులు, కిరాణా షాపులు, ఇతర అనుమానాస్పద ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకుమండల కేంద్రంలో నార్కోటిక్ డాగ్స్ తో గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నివారణ కోసం టీ కొట్టు, కిరాణం షాపులు ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ



సహకరించాలన్నారు.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా రాయపోల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాగ్ స్క్వాడ్ సిబ్బంది అజయ్ కుమార్, శ్యాంసుందర్, రాయపోల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్

– పెన్షన్ల పెంపు కోసం విహెచ్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఆందోళన

**కోహెడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** విహెచ్పీఎస్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం కోహెడ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద ముట్టడి జరిగింది. జిల్లా కోఆర్డినేటర్ చిట్యాల సంపత్, మండల కన్వీనర్ మంద మల్లేశం నేతృత్వంలో వందలాది మంది పెన్షన్ దారులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.అనంతరం కోహెడ గ్రామపంచాయతీ కార్యదర్శి మాధురికి వినతిపత్రం అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి డిమాండ్ చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి డిమాండ్ చేశారు. దసరా కానుకగా పెన్షన్లు పెంచకపోతే అక్టోబరులో హైదరాబాద్‌లో వికలాంగుల పోరుగర్జన మహాసభ నిర్వహించి ఉద్యమాన్ని మరింత ఉధృతం




చేస్తాం అని నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమాలలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు దుంబాల వేణుగోపాల్, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్లు లింగంపల్లి సత్తన్న,మహంకాళి రమేష్, జేరిపోతుల వెంకటేష్, సిరికొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఆర్ ఆర్ భూసేకరణ త్వరితగతిన పూర్తి చేస్తాం

– కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణానికి ఉత్తరం విభాగంలో భూసేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.శనివారం రాష్ట్రంలోని వివిధ రహదారుల భూసేకరణ పురోగతిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఐడిఓసి కార్యాలయం నుండి కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారులతో పాటు హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తర విభాగంలో జరుగుతున్న భూసేకరణ పురోగతిని సమీక్షించారు. రహదారి నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.రహదారులు ప్రజల రవాణా,




ఆర్థికాభివృద్ధికి కీలకమని గుర్తు చేస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, సిద్దిపేట ఆర్డీఓ సదానందం తదితరులు పాల్గొన్నారు .

## రామంచలో బడిలో బతుకమ్మ సంబరాలు



**చిన్న కోడూరు, సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి):–** మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. చిన్నారుల బతుకమ్మ ఆటలు పాటలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటలాడారు. చిన్నారుల నృత్యాలు, డ్యాన్సులు, బతుకమ్మ ఆటలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. అనంతరం భాజా భజంత్రీలతో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు ప్రజలు ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, ఉపాధ్యాయులు వరప్రసాద్, యాదయ్య, ఆబేదబేగం, సునీత, నాగమణి, స్వరూపతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మొక్కలు నాటండి

**తల్లిలాగా కాపాడండి**

**జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్**

**జగిత్యాల, సెప్టెంబర్ 20:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిథిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పొర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందన్నారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి, ఉపాధ్యాయులు రమేష్, తోపాటు పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**

**జగిత్యాల :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలోఒక పూటచిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.